అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 150 | 22-08-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# సుస్మిత వ్యాఖ్యలపై ఎందుకు స్పందించరు

## సంబంధం లేకుంటే ఖండించాలా కదా... మంత్రి సురేఖపై ఎమ్మెల్యే ఆగ్రహం



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు.**

సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు.

వార్త 2లో



### సిఎం అమెరికా
## పర్యటన రద్దు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దయ్యింది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంబిస్తున్నాయనే దానిపై ముఖ్య మంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూని వర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు.



### తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో
## సవతుల పోరు

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోంది అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. ఇటీవల కాలంగా తెలంగాణ కాంగ్రెస్ నేతల అంతర్గత కలహాల వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుంటుం దన్నారు. రేవంత్ రెడ్డి నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, ఏ తప్పూ చేయకుండా ఉంటేనే మంత్రులు, కిందిస్థాయి అధికారుల్లో భయం ఉంటుంది. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టిపెట్టాలని పరోక్షంగా సూచించారు. 22ఏ భూముల నిబంధనను కొందరు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.



### పాలిటెక్నిక్ విద్యార్థులకు
## అండగా ఉంటాం: జగదీశ్ రెడ్డి

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయంపై పోరాడాలని విద్యార్థులు సూచించారు.ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం జరిగే విధంగా తీసుకున్న శక్తి స్కీం నిర్ణయాలను వెంటనే ఉపసంహరించు కోవాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు తమ పక్షాన పోరాడి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని మాజీ మంత్రిని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జగదీష్‌రెడ్డి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

వార్త 2లో

### పెల్లెట్ గన్ బాధితుడికి
## న్యాయం చేయాలి

### నిరసనకు దిగిన రాహుల గాంధీ





## తానెక్కడా కాంగ్రెస్ నేతలను విమర్శించలేదు

కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానుచేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు.

## రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

**అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ**

**విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ**

**న్యూఢిల్లీ,**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించా మని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

### తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

## హైకోర్టులో ముగిసిన వాదనలు 16న తీర్పు వెలవరించనున్న హైకోర్టు

**హైదరాబాద్,**

తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మెల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయస్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరుపక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

## శ్రీశైలంలో వైభవంగా వరలక్ష్మీవ్రతాలు

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**శ్రీశైలం,**

శ్రీశైలం మహా క్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా జరిగాయి. రెండో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆలయానికి ఉత్తర భాగంలోని చంద్రావతి కల్యాణ మండపంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను జరిపారు. వేదికపై వరలక్ష్మీదేవి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి ఉభయ దేవాలయాల అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రతాల్లో 1500 మంది మహిళలు పాల్గొని వ్రతాలు నిర్వహించారు. ప్రతి భక్తురాలికి విడివిడిగా కలశాలు ఏర్పాటు చేయించి, శాస్త్రోక్తంగా వ్రతాలను జరిపించారు. వ్రతాల్లో పాల్గొన్న మహిళలకు శేష వస్త్రాలుగా చీర, రవిక, గాజులు, ప్రసాదాలను ఆలయ ఈవో శ్రీనివాసరావు అందజేశారు. వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకుని భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# సిఎం అమెరికా పర్యటన రద్దు

## లండన్‌లో పర్యట ముగించుకుని రానున్న రేవంత్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దయ్యింది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంబిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూనివర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ప్రస్తుతం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళ్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అనుమతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు

## సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోంది అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. ఇటీవల కాలంగా తెలంగాణ కాంగ్రెస్ నేతల అంతర్గత కలహాల వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుంటుం దన్నారు. రేవంత్ రెడ్డి నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, ఏ తప్పూ చేయకుండా ఉంటేనే మంత్రులు, కిందిస్థాయి అధికారుల్లో భయం ఉంటుంది. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టిపెట్టాలని పరోక్షంగా సూచించారు. 22ఏ భూముల నిబంధనను కొందరు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామి కాదు, ఎన్నికల్లో కేవలం సీట్ల సర్దుబాటు మాత్రమే చేసుకున్నామని పేర్కొన్నారు. తమ సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల అసంతృప్తిపెరుగుతుందన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులకు అండగా ఉంటాం: జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట, అక్షరకలం ప్రతినిధి**

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయంపై పోరాడాలని విద్యార్థులు సూచించారు.ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం జరిగే విధంగా తీసుకున్న శక్తి స్కీం నిర్ణయాలను వెంటనే ఉపసంహరించు కోవాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు తమ పక్షాన పోరాడి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని మాజీ మంత్రిని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జగదీష్‌రెడ్డి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలి

## నిరసనకు దిగిన రాహుల గాంధీ



**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిరసనకు దిగారు. ఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు తెరతీశారు. సంసద్ యాత్ర సందర్భంగా పెల్లెట్ గన్ ప్రయోగంతో తనకు గాయాలయ్యాయని సాహిల్ లోచాబ్ అనే యువకుడు ఆరోపించాడు. ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాను ఎన్ని సార్లు కోరినా పోలీసులు లక్ష్యపెట్టడం లేదని ఆరోపించాడు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ నేడు సాహిల్ లోచాబ్‌ను వెంట తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తొలుత రాహుల్ గాంధీ కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, న్యూఢిల్లీ డీసీపీ సచిన్ శర్మ పార్లమెంటు స్ట్రీట్ పీఎస్‌లో ఉన్నారని తెలియడంతో అక్కడకు వెళ్లారు. పె÷-లలెట్ గన్‌తో దాడి ఘటనపై దర్యాప్తు ఎంత వరకూ వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ రాహుల్ గాంధీ అకస్మాత్తుగా రావడంతో పోలీసులు ఒకింత ఆశ్చర్యపోయారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మాత్రం వారు తిరస్కరించారు. దీంతో, పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు. సంసద్ ఛలో యాత్ర సందర్భంగా పార్లమెంటుకు సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది విద్యార్థులపై పె÷-లలెట్ గన్‌తో కాల్పులు జరిపారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే, ఢిల్లీ పోలీసులు మాత్రం ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. సీఆర్‌పీఎఫ్ కూడా ఇప్పటివరకూ స్పందించలేదు.



# సుస్మిత వ్యాఖ్యలపై ఎందుకు స్పందించరు

## సంబంధం లేకుంటే ఖండించాలా కదా

## మంత్రి సురేఖపై ఎమ్మెల్యే ఆగ్రహం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. కొండా సురేఖ భాష.. పార్టీని ఇబ్బంది పెడుతోందని.. సమంత విషయంలో కూడా ఇలాగే మాట్లాడారని మండిపడ్డారు. 'మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెప్పించాలా? మీ ఎంటర్టైన్మెంట్ కోసం పార్టీ



బలి కావాలా? అధికారంలోకి రావడానికి రేవంత్ చెమట చుక్కలు త్యాగం చేశారు. ముఖ్యమంత్రిని వీక్ చేయాలనే కుట్ర చేస్తున్నారు. పార్టీలో జరుగుతున్న వ్యవహారంపై స్పందిస్తున్నాం. సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు తీసుకోవాలి. సీఎం నిర్ణయాలను తప్పు పట్టడం దుర్మార్గం. ఆయన నిర్ణయాలు తప్పు పట్టేవాళ్లు పార్టీలో ఉండాల్సిన అవసరం లేదు. సొంత పార్టీ నేతలు ప్రతిపక్షాలకు గొంతు ఇస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన వారిని పక్కన పెట్టాలి. పార్టీ వేదికలపై మాట్లాడాల్సిన విషయాలను బహిరంగంగా మాట్లాడతారా? మైక్ దొరికితే ఊగిపోతారా? సీఎంపై అసత్య ఆరోపణలు చేసినా, ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం' అని హెచ్చరించారు. పార్టీకి వ్యతిరేకంగా రాజ్‌గోపాల్ రెడ్డి మాట్లాడినా, బాలు నాయక్ మాట్లాడినా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. షోకాజ్ నోటీసులు ఇచ్చి అయిపోయిందని అనుకోవద్దని.. కులం, హోదాలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల కుట్రను సొంత పార్టీ వాళ్లు అమలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌ను బలహీన పర్చాలని చూస్తున్నారని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కారణం రేవంత్ అని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని బాలు నాయక్ ధీమా వ్యక్తం చేశారు. కొండా సురేఖపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏ పార్టీలోకి వెళ్తే ఆ పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా అని ప్రశ్నించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని వదిలి పోయారని.. వెళ్లేప్పుడు బీఫారంలు తీసుకొని వెళ్లిపోయారని విమర్శించారు. నిరాధార ఆరోపణలు చేసి ప్రతిపక్షాలకు ఆయుధం ఇస్తున్నారన్నారు. ప్రభుత్వంలో ఉంటూ వ్యతిరేకంగా మాట్లాడడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది త్యాగాన్ని వృధా చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. తప్పు చేసిన వారిపై నిర్ణయాలు కఠినంగా తీసుకోవాలన్నారు. కులాన్ని అడ్డుపెట్టుకొని ఏమైనా చేస్తామంటే కుదరదన్నారు. డూప్లికేట్ మనుషులు.. ఒరిజినల్ కాంగ్రెస్ అని మాట్లాడుతున్నారని. ఏమైనా ఉంటే అధిష్ఠానం దగ్గర తీర్చుకోవాలని సూచించారు. పార్లమెంట్‌లో సురేఖ నియోజకవర్గంలో మెజారిటీ తగ్గిందన్నారు. పార్టీ నుంచి బహిష్కరించే ముందే వెళ్లిపోవాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హితవు పలికారు.

# తానెక్కడా కాంగ్రెస్ నేతలను విమర్శించలేదు

## మరోమారు రాజగోపాల్ రెడ్డి వివరణ

**యాదాద్రిభువనగిరి,**

కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానుచేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర మీడియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడపవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పని చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# రాయదుర్గం భూముల వేలానికి తొలగిన అడ్డంకి

## కేసులో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకణ

## హైకోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు సూచన

**న్యూఢిలీ,**

రాయదుర్గం పాన్‌మక్తా భూముల వేలం ప్రక్రియలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. టీజీఐఐసీ నిర్వహిస్తున్న భూముల వేలంపై జోక్యం చేసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. వేలం ప్రక్రియను సవాలు చేస్తూ జువ్వాడి ప్రణయ్ సింహారావు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఏదైనా అభ్యంతరం ఉంటే హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ మోహన్ ఉన్నారు. దీంతో రాయదుర్గం పాన్‌మక్తా భూముల వేలం కొనసాగించేందుకు టీజీఐఐసీకి న్యాయపరమైన అడ్డంకులు తొలగినట్టయ్యాయి. రాయదుర్గం పాన్‌మక్తా ప్రాంతంలోని రెండు సర్వే నంబర్లలో సుమారు 11 ఎకరాల భూముల విక్రయానికి టీజీఐఐసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఒక్కో ఎకరాకు రూ.175 కోట్లను కనీస ధరగా నిర్ణయించింది. ఈ వేలాన్ని సవాలు చేస్తూ ప్రణయ్ సింహారావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గతంలో కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని, రక్షించాల్సిన భూములనే ఇప్పుడు వేలం వేస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదించారు. అయితే పిటిషనర్ కోర్టును తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదించారు. కంచ గచ్చిబౌలి భూములకు, ప్రస్తుతం వేలం వేయనున్న భూములకు ఎలాంటి సంబంధం లేదని, అవి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. టీజీఐఐసీ నోటిఫికేషన్‌లో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. అంతే కాదు తదుపరి పిటీషన్‌పై విచారణకు నిరాకరించింది.

# హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట

## జీవిత ఖైదును రద్దు చేసిన సుప్రం కోర్టు

**న్యూఢిల్లీ,**

హత్యకేసులో జీవిత ఖైదు శిక్ష పడిన 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు చేస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని మల్ద జిల్లాకు చెందిన రసిక్ చంద్ర మొండల్ 1920లో జన్మించారు. 1988లో మర్డర్ కేసులో ఆయన జైలు పాలయ్యారు. 1994లో కోర్టు అతడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. తనకు పడ్డ శిక్షను సవాల్ చేస్తూ మొండల్ 2018లో కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. తర్వాత అపెక్స్ కోర్టుకు వెళ్లగా.. అక్కడ కూడా మొండల్‌కు నిరాశే ఎదురైంది. దీంతో మొండల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వయసును దృష్టిలో ఉంచుకుని శిక్షా కాలం ముగియటానికంటే ముందే తనను రిలీజ్ చేయాలంటూ ఆయన పిటిషన్ వేశారు.

# ప్రయాణికులకు ఆర్టీసీ ఆఫర్

## రిటర్న్ టిక్కెట్ బుకింగ్‌పై పదిశాతం రాయితీ

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు ముందస్తు రిజర్వేషన్‌ను ప్రోత్సహించేందుకు ఒక ప్రత్యేకమైన ఆఫర్‌ను అందుబాటు లోకి తెచ్చింది. ప్రయాణికులు తమ రాకపోకల టికెట్లను ఒకేసారి బుక్ చేసుకోవడం ద్వారా తిరుగు ప్రయాణం టికెట్‌పై 10 శాతం తగ్గింపును పొందవచ్చు. దూరప్రాంతాలకు ప్రయాణించే వారికి, అలాగే వారాంతాల్లో కుటుంబంతో కలిసే వెళ్లేవారికి ఈ ఆఫర్ ఎంతో ప్రయోజనకరంగా మారింది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు , ప్రయాణికులను ఆకట్టుకునేందుకు సంస్థ ఈ ప్రత్యేక పథకాన్ని డిజైన్ చేసింది. ఈ ఆఫర్‌ను పొందడానికి ప్రయాణికులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా లేదా మొబైల్ యాప్ ఉపయోగించి ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకోవలసి ఉంటుంది. వెళ్లేందుకు, తిరిగి రావడానికి ఒకేసారి టికెట్లను రిజర్వ్ చేసినప్పుడు మాత్రమే వర్తించే ఈ ఆఫర్ ద్వారా ప్రయాణికులు తమ ప్రయాణ ఖర్చులపై మంచి ఆదా చేసుకోవచ్చు. ప్రయాణ తేదీలను ముందుగానే ఎ÷-లాన్ చేసుకునే వారికి సీట్ల లభ్యత సమస్య లేకుండా, తక్కువ ధరలోనే టికెట్ దొరికే సౌకర్యం కలగడమే కాకుండా గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకునే వీలు కలుగుతుంది. టికెట్ల బుకింగ్‌కు సంబంధించిన సందేహాల నివారణకు లేదా సమాచారం కోసం సంస్థ హెల్ప్‌లైన్ నంబర్లు 040-69440000, 040-23450033 లను కూడా అందుబాటులో ఉంచింది. ప్రైవేట్ వాహన ప్రయాణాల కన్నా భద్రత, సౌకర్యం అధికంగా ఉండే ఆర్టీసీ బస్సుల సేవలను వినియోగించుకోవాలని సంస్థ కోరుతోంది. రాబోయే పండుగలు, సెలవుల సీజన్‌లో ప్రయాణించే వారు చివరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా ఈ ముందస్తు బుకింగ్ 10 శాతం డిస్కౌంట్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టీసీ తీసుకుంటున్న ఈ చర్యకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

# కల్తీకల్లు, ఆల్ప్రాజోమ్ నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం

## ఏకంగా రూ.6 కోట్ల విలువైన ఆస్తులను జప్తు

**హైదారాబాద్,**

తెలంగాణలో కల్తీకల్లు, ఆల్ప్రాజోలం అక్రమ రవాణా నెట్‌వర్క్‌పై తెలంగాణ ఈగల్ ఫోర్స్ , బోధన్ పోలీసులు ఉమ్మడిగా విరుచుకుపడ్డారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తరించిన భారీ అంతర్రాష్ట్ర డ్రగ్ సిండికేట్‌ను మట్టుబెట్టడమే కాకుండా, డ్రగ్స్ వ్యాపారంతో అక్రమంగా సంపాదించిన ఏకంగా రూ.6 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 15 మంది కీలక నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డ్రగ్స్ ద్వారా వచ్చిన నల్లధనంతో కూడబెట్టిన ఆస్తులపై ఎన్డీపీఎస్ చట్టం సెక్షన్ 68(ఈ) ప్రకారం పోలీసులు చర్యలు చేపట్టారు. నిందితులకు చెందిన 9.06 ఎకరాల వ్యవసాయ భూమి, 1,370 చదరపు గజాల ప్లాట్లతో పాటు రవాణాకు ఉపయోగించిన వాహనాలు , మహారాష్ట్రలోని కెమికల్ ఫ్యాక్టరీని అధికారులు జప్తు చేశారు. ప్రభుత్వ లెక్కింపు ప్రకారం వీటి విలువ రూ.2.5 కోట్లు కాగా, ప్రస్తుత బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ.6 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్, మెదక్ , సిద్దిపేట జిల్లాల్లో కల్తీకల్లుకు ఆల్ప్రాజోలం కెమికల్ వినియోగిస్తున్నట్లు పోలీసులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. నస్రుల్లాబాద్‌లో కల్తీకల్లు తాగి 68 మంది, గాంధారి ప్రాంతంలో 15 మంది తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఈ అంతర్రాష్ట్ర దందా వెలుగులోకి వచ్చింది. సిద్ధిపేటలో కల్తీకల్లుపై మూడు కేసులు నమోదు కాగా, జహీరాబాద్ లో నిఘా పెట్టి 750 గ్రాముల ఆల్ప్రాజోలం, రూ.7.50 లక్షల నగదుతో పాటు క్రెటా కారును అధికారులు సీజ్ చేశారు. బోధన్ పరిధిలో జరిపిన మెరుపు దాడిలో రూ.25 లక్షల విలువైన 2.5 కిలోల ఆల్ప్రాజోలం, ఒక కారు, రూ.25 లక్షల నగదు , 8 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. అక్కడ లభించిన కీలక ఆధారాల ఆధారంగా మహారాష్ట్రలోని సతారా జిల్లాకు చేరుకున్న పోలీసులు 'సూర్య ప్రభ ఫార్మా కెమ్'ఫ్యాక్టరీపై దాడి చేశారు. అక్కడ అక్రమంగా తయారు చేస్తున్న 30 కిలోల ఆల్ప్రాజోలంతో పాటు రూ.12 లక్షల నగదు , సుమారు రూ.4 కోట్ల విలువైన కెమికల్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా ఒక్క ఆపరేషన్‌లోనే 32.5 కిలోల ఆల్ప్రాజోలం నిల్వలను పోలీసులు రికవరీ చేశారు. డ్రగ్ వ్యాపారం చేస్తూ అక్రమ మార్గాల్లో ఆస్తులు కూడబెడితే ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని, వారి ఆస్తులన్నింటినీ సీజ్ చేస్తామని ఈగల్ ఫోర్స్ అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కడప ఎంపి అవినాశ్ రెడ్డి ఇంట్లో 24 లక్షలు సీజ్

## లెక్క చూపని నగదుగా గుర్తించిన ఇడి

**కడప,**

కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో లెక్క చూపని రూ.24 లక్షలు సీజ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకటించింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శుక్రవారం అధికారిక ప్రకటన చేసింది. ఎంపీ నివాసంలో రెండు బ్యాంక్ లాకర్ల తాళాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. నెల రోజుల ముందే వివేకా హత్యకు కుట్ర జరిగిందని దస్తగిరి వెల్లడించారని గుర్తు చేసింది. హత్య కోసం దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి రూ.40 కోట్లు ఆఫర్ చేశారని పేర్కొంది. రూ.40 కోట్లలో వాటాగా రూ.5 కోట్లు.. దస్తగిరికి ఇస్తానని ఎర్ర గంగిరెడ్డి ప్రలోభపెట్టారని ఈడీ చెప్పింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, చార్జ్‌షీట్లు ఆధారంగా ఇఅఖీ నమోదు చేసినట్లు తెలిపింది. కేసు నమోదు చేశామని ఈడీ వివరించింది. ఈ సోదాల్లో నేరానికి సంబంధించిన.. కీలక డాక్యుమెంట్లు, డిజిటల్ పరికరాలు సీజ్ చేశామని ఈడీ స్పష్టం చేసింది. హైదరాబాద్, కడప నగరాల్లోని మొత్తం ఏడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు ఈడీ వివరించింది.

# మహిళ కడుపులో గ్లౌజ్‌లు, పేపర్ వైప్స్

## ప్రసవం కోసం వెళ్లిన సమయంలో నిర్లక్ష్యంగా సర్జరీ

**ముంబై,**

ప్రసవం కోసం ఆస్పత్రికి వెళ్లిన 19 ఏళ్ల మహిళకు డాక్టర్ల నిర్లక్ష్యం శాపంగా మారింది. ఆపరేషన్ చేసిన తర్వాత ఆమె కడుపులోనే గ్లౌజ్‌లు, పేపర్ వైప్స్ వదిలేసి కుట్టేశారు. ఈ ఘటన మహారాష్ట్రలో కలకలం రేపింది. తీవ్ర కడుపునొప్పి, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. ఈ ఘటనపై ఆరోగ్యశాఖ విచారణకు ఆదేశించింది. వడ్వాణి గ్రామానికి చెందిన సంధ్య ఆగస్టు 1న ప్రసవం కోసం బీడ్ జిల్లా ఆస్పత్రిలో చేరారు. అదే రోజు సాయంత్రం ఆమెకు ఆపరేషన్ చేశారు. నాలుగు రోజుల తర్వాత ఆమెను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. అయితే ఇంటికి వెళ్లిన కొద్దిరోజులకే ఆమెకు తీవ్రమైన కడుపునొప్పి, ఇతర ఆరోగ్య సమస్యలు ప్రారంభమయ్యాయి. మహిళ ఆరోగ్యం క్రమంగా క్షీణించడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ నిర్వహించిన స్కానింగ్‌లో ఆమె కడుపులో ఏవో వస్తువులు ఉన్నట్లు గుర్తించారు. రిస్థితి విషమంగా ఉండటంతో ఆమెను పుణెలోని సాసూన్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మరోసారి శస్త్రచికిత్స నిర్వహించి, ఆమె కడుపులో ఉన్న గ్లౌజులు, పేపర్ వైప్స్ ఉన్నట్లు గుర్తించి వాటిని తొలగించారు. తన భార్య పరిస్థితికి మొదటి ఆపరేషన్‌లో జరిగిన నిర్లక్ష్యమే కారణమని సంధ్య భర్త సూరజ్ గైక్వాడ్ ఆరోపించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.




# గురు రవిదాస్ మహారాజ్ జయంతి సందర్భంగా 'కలశ్ వందన్ అభియాన్'



**హైదరాబాద్, ఆగస్టు 21 ( అక్షర కలం ) :**

సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల సందర్భంగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో 'కలశ్ వందన్ అభియాన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు క్రాంతి కిరణ్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్ బాగడి, కార్యవర్గ సభ్యుడు రాజేష్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురు రవిదాస్ మహారాజ్ ఆధ్యాత్మిక, సామాజిక సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం, మానవతా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# ఉయ్యూరులో డయేరియా లేదు

## ఆస్పత్రిని సందర్శించిన మంత్రి నారాయణ

**విజయవాడ,**

:ఉయ్యూరులో డయేరియాపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారంటూ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ మండిపడ్డారు. శుక్రవారం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డయేరియా బాధితులను ఆయన పరామర్శించారు. అలాగే స్థానిక 5వ వార్డులో డయేరియా సోకిన ప్రాంత ప్రజలతో ఆయన మాట్లాడి.. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో 9 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఉయ్యూరుతో పాటు పరిసర గ్రామాల్లో మొత్తం 11 మంది డయేరియాతో ఆసుపత్రిలో చేరారని వివరించారు. కేవలం ఆరుగురు మాత్రమే ఉయ్యూరు మున్సిపాల్టీ పరిధిలో ఉన్నారని పేర్కొన్నారు. వీరందరి ఆరోగ్యం నిలకడగా ఉందని స్పష్టం చేశారు. అయితే ఓ వ్యక్తి ఆగస్టు 17వ తేదీన గుండెపోటు సమస్యతో ఆసుపత్రిలో చేరి మృతి చెందారని మంత్రి నారాయణ తెలిపారు. ఆ వ్యక్తి మృతికి, డయేరియాకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఉయ్యూరు మున్సిపాలిటీ ద్వారా సరఫరా చేసే నీటి లైన్‌కు, ఇతర గ్రామాల్లోని నీటి సరఫరా లైన్లకు సంబంధం లేదని వివరించారు. డయేరియాకు కారణం మున్సిపల్ పైప్ లైన్ కాలుష్యమా?.. లేక ఆర్వో ఎ÷-లాంట్ల సమస్యా? అనేది తేలాల్సి ఉందని అన్నారు. ప్రాథమిక పరీక్షల ప్రకారం తాగు నీటిలో ఎలాంటి బ్యాక్టీరియా లేదని తేలిందని మంత్రి నారాయణ వివరించారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లోని పాత పైప్‌లైన్లను మారిస్తున్నామని చెప్పారు. ఉయ్యూరుకు రూ. 98 కోట్లతో అమృత్ 2.0 కింద పనులు చేపడుతున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. మంత్రి నారాయణ వెంట ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్, జేసీ నవీన్ ఉన్నారు.

# పాకిస్థాన్‌లో దారుణ ఘటన

## యూట్యూబర్ ను కాల్చి చంపిన దుండుగులు

**లాహోర్,**

పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ టిక్‌టాకర్, యూట్యూబర్ షమ్సా బీబీ దారుణ హత్యకు గురయ్యారు. 28 ఏళ్ల ఈ యువతికి టిక్‌టాక్‌లో 1.3 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఆగస్టు 14న టాక్సిలా నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. షమ్సా తన సోదరుడు, సోదరితో కలిసి కారులో వెళ్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి కాల్పులు జరిపారు. మృతురాలి తండ్రి ఫజల్ సాహిబ్‌జాదా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. కాశిఫ్ అనే వ్యక్తి షమ్సాకు ఫోన్ చేసి ఇంటి నుంచి బయటకు రావాలని చెప్పాడు. దీంతో ఆమె తన చెల్లి, తమ్ముడితో కలిసి కారులో బయటకు వచ్చారు. కాసేపటికే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి షమ్సా ప్రయాణిస్తున్న కారును అడ్డగించారు. ఆ వెంటనే తుపాకీతో కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో షమ్సా బీబీ మెడలోకి బు÷-లలెట్ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే ప్రమాదంలో షమ్సా బీబీ సోదరి అసీమా కూడా తీవ్రంగా గాయపడింది. ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఘటనపై మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు. అయితే నిందితులకు షమ్సాబీబీకి సంబంధించిన సమాచారం అందించినట్లు అనుమానిస్తున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. హత్యపై రావల్పిండి పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. షమ్సా బీబీ హత్యకు ఆమె నిర్వహిస్తున్న సోషల్ మీడియా కార్యకలాపాలు కారణం కాదని, ఆర్థిక వివాదమే కారణమై ఉండొచ్చని ఆమె కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. కౌసర్, జావేద్ అలియాస్ షాహీన్‌తో షమ్సాకు ఆర్థిక లావాదేవీలు ఉన్నాయని తండ్రి పోలీసులకు తెలిపారు. 2026 మార్చిలో టిక్‌టాక్ క్రియేటర్ సనా జావేద్ అనే యువతి కూడా ఇస్లామాబాద్‌లో ఇదే తరహాలో హత్యకు గురయ్యారు.

# మాట మీద నిలబడాలి... ప్రమాణానికి రావాలి

## --కూసుకుంట్ల ప్రమాణానికి రాకపోతే నియోజకవర్గం ప్రజలు నిన్ను నమ్మరు

## -- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**అక్షరకలం,చండూరు**

ప్రభుత్వ వ్యతిరేకత మీద గత సోమవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమంలో చండూరు చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. చండూరు మున్సిపాలిటీలో బస్సు షెల్టర్ మొదట పండ్ల బండ్ల దగ్గర కడతామని చెప్పి తర్వాత మరొకచోట కడుతున్నారని, ఆ పండ్ల బండ్ల షాపు వాళ్లను బెదిరియ్యగానే తల ఒకటి, రెండు చొప్పున మొత్తం 12 లక్షలు అంటుకున్నారని, వీళ్లు వైన్ షాపులు, పండ్ల షాపులు, హాస్పిటల్స్, కాంట్రాక్టర్లను, రియల్ ఎస్టేట్ వాళ్లను ఎవరిని వదిలిపెడతలేరని, అందరి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని, ఒకవేళ ఇదే అబద్ధం అనుకుంటే గుడి కాడికి పోయి ప్రమాణం చేస్తా అని అన్నారని, దానికి మంగళవారం రోజు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పై వ్యాపారస్తులందరిని



తీసుకొని వచ్చి ప్రెస్ మీట్ పెట్టి నేను గానీ, మా పాలకవర్గంగాని ఏ ఒక్కరి దగ్గరైనా ఒక్క రూపాయి లంచం తీసుకున్నానని గాని, అవినీతి చేస్తున్నానని గాని నిరూపిస్తే రాజీనామా చేస్తానని తెలిపారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట ప్రకారం శనివారం రోజు శిర్ధపల్లి రోడ్డున గల ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం 09:00 గంటలకు ప్రమాణం చేయడానికి రావాలని తెలిపారు. నేను డబ్బులు తీసుకున్నానని వారు ప్రమాణం చేయాలి, నేను డబ్బులు తీసుకోలేదని ప్రమాణం చేస్తానని, అదే విధంగా మీరు ఎవరి మీద అయితే అభియోగాలు మోపారో అట్టి వ్యాపారస్తులు కూడా కోడి శ్రీనివాసులుకు గాని, కౌన్సిలర్లకు గాని ఒక రూపాయి ఇవ్వలేదని ప్రమాణం చేస్తారని తెలిపారు. మీరు తప్పనిసరిగా మాట మీద నిలబడతారని, ఈ ప్రమాణానికి వస్తారని వేయికళ్లతో ఎదురు చూస్తామని అన్నారు. ఒకవేళ మీరు రాకపోతే మిమ్మల్ని మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఎవ్వరు నమ్మరని, మీరు మాట్లాడిన మాటలు వెనుకకు తీసుకొని మాకు క్షమాపణ చెప్పాలని అన్నారు.

# పీజీ వైద్య విద్యార్థి ప్రియాంక మృతి కేసు

## నిందితుల రిమాండ్ మరో 14 రోజులు పొడిగింపు

**రాజమండ్రి,**

పీజీ వైద్య విద్యార్థి ప్రియాంక మృతి కేసులో నిందితులకు విధించిన రిమాండ్‌ను కోర్టు మరోసారి పొడిగించింది. నిందితులు సురవరపు దస్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్‌లకు 14 రోజుల పాటు కోర్టు శుక్రవారం రిమాండ్ విధించింది. సెప్టెంబర్ 3వ తేదీ వరకు వారికి ఈ రిమాండ్ విధించింది. రెండు రోజుల కస్టడీ పూర్తికావడంతో నిందితులను రాజమండ్రి సెంట్రల్ జైలు సిబ్బందికి పోలీసులు అప్పగించారు. ఆగస్టు 3వ తేదీ రాజమండ్రి ప్రసాద్ ఆదిత్య మాల్ వద్ద మద్యం మత్తులో సురవరపు దస్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్ కారును వేగంగా నడిపారు. ఆ సమయంలో స్కూటీపై వెళ్తున్న వైద్య విద్యార్థులను ఆ కారుతో బలంగా ఢీకొట్టారు. దీంతో స్కూటీపై నుంచి వైద్య విద్యార్థి ప్రియాంక కింద పడిపోయింది. ఆమెను పలుమార్లు కారుతో బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడింది. నంతరం కారులో వారు పరారయ్యారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని.. ప్రియాంకను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో.. మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. ఆగస్టు 9వ తేదీన ప్రియాంక మరణించింది. ప్రియాంక మృతి కేసును ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖను ఆదేశించింది. అందులో భాగంగా ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఐపీఎస్ అధికారి పాటిల్ మనీష్ దేవరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ కేసులో గురువారం నిందితులతో పోలీసులు సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసిన సంగతి తెలిసిందే.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

**జోగులాంబ గద్వాల,**

విహారంలో విషాదం చోటు చేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సందర్శనకు వచ్చి రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయపడ్డారు. ధరూర్ మండల జూరాల ప్రాజెక్టు రోడ్డుపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయపడారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గానికి చెందిన శివకుమార్(మల్లేపల్లి), గణెళిష్(పీర్లగుట్ట), శ్రీకాంత్ (పెద్దాయపల్లి) ముగ్గురు కలిసి బైక్ పై జూరాల ప్రాజెక్టు సందర్శనకు వచ్చారు. బైక్ పై గద్వాల వైపు వెళ్తున క్రమంలో డ్యాం రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేక్ వద్ద బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న డివైడర్ కు ఢీకొట్టింది. ప్రమాదంలో ముగ్గరు కిందపడ్డారు. గణెళిష్ , శివకుమార్ లకు తీవ్రగాయాలయ్యాయి.గాయపడిన వారిని గద్వాల జిల్లా దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మహబూబ్ నగర్ జిల్లా హాస్పిటల్‌కు తరలించారు.

# గ్రామ అభివృద్ధి తన ధ్యేయంసర్పంచ్ చింతకుంట్ల మనోజ్

## రావులపల్లిలో గ్రామపంచాయతీ నిధులతో మురికి కాలువ పనులు ప్రారంభం

**తుంగతుర్తి ఆగస్టు 21:( అక్షర కలం)**

తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నామని రావులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ కుమార్ తెలిపారు. గ్రామపంచాయతీ నిధులతో బొడ్రాయి నుంచి సామకుంట వరకు చేపట్టనున్న మురికి కాలువ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు మురికి కాలువ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కాలువ నిర్మాణం పూర్తయితే మురుగునీరు సక్రమంగా వెళ్లడంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. గ్రామపంచాయతీ నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగదీష్ ఉప సర్పంచ్ అజీత్ ప్రసాద్, మాజీ ఎంపీపీ కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు పత్తి శోభ, చిలుకూరి సునీత, చింతకుంట్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి బావిలోకి దూసుకెళ్లిన కారు

## ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

**సిద్దిపేట,**

సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈవిషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి శివారులో అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాక మండలంలోని బలవంతాపూర్ గ్రామానికి చెందిన దండుగుల రాజు (30), అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహాన్ష్ (4), కుమార్తె శాన్విక (2)తో కలిసి సిద్దిపేట నుంచి తమ స్వగ్రామానికి కారులో వస్తుండగా బుధవారం అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి బావిలో పడిపోయారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సహాయంతో బావిలో నుంచి కారును, నలుగురి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందడంతో బలవంతాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# యూరియా యాప్ నిషేధించాలి

**నిజామాబాద్,**

యూరియా యాప్ రద్దు చేయాలని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని షాటాపూర్ గేటు వద్ద బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై మండల బీఆర్ఎస్ శ్రేణులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ యూరియా యాప్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక ఎకరానికి రెండు యూరియా బస్తాలు సరిపోవని, కనీసం నాలుగు బస్తాలు అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో యూరియా, ఎరువులు అందించడంతో పాటు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాతో ప్రధాన రహదారిపై అరగంట పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ నాయకులు ఉండి నాగేందర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# షావుకారు జనకి మృతికి ప్రముఖుల సంతాపం

## చిరంజీవి, ఎన్టీఆర్, విజయ్‌ల సంతాపప్రకటన

చెన్నై, ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం మధ్యాహ్నం కన్నుమూశారు. పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా షావుకారు జానకికి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. షావుకారు జానకి మరణంపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ' ప్రముఖ నటి, పద్మశ్రీ షావుకారు జానకి ఇకలేరనే వార్త ఎంతో బాధ కలిగించింది. 'షావుకారు' చిత్రంతో మొదలైన ఆమె సుదీర్ఘ సినీ ప్రస్థానం తెలుగు, తమిళంతో పాటు పలు భాషల్లో దాదాపు ఏడు దశాబ్దాలపాటు కొనసాగింది. వైవిధ్యమైన పాత్రలకు తన సహజమైన నటనతో ప్రాణం పోసి, ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప నటి ఆమె. భారతీయ చిత్ర పరిశ్రమకు ఆమె అందించిన సేవలు చిరస్మరణీయం. షావుకారు జానకి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని అన్నారు. జూనియర్ ఎన్టీఆర్ స్పందిస్తూ.. 'తెలుగు, భారతీయ సినీ రంగంలో తనదైన ముద్ర వేసిన షావుకారు జానకి మరణవార్త ఎంతో బాధ కలిగించింది. జానకి సినీ ప్రయాణం, ఆమె పోషించిన పాత్రలు ఎప్పటికీ మన జ్ఞాపకాల్లో నిలిచిపోతాయి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి' అని పేర్కొన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ స్పందిస్తూ.. 'తన అద్వితీయమైన నటనతో ఎన్నో తరాల ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి అనారోగ్యంతో కన్నుమూశారనే వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి, వేదనకు గురిచేసింది. చిత్ర పరిశ్రమలో 70 ఏళ్లకు పైగా ప్రయాణించి, లెక్కలేనన్ని పాత్రలకు జీవం పోసిన ఆమె కళా సేవ ఎల్లప్పుడూ కొనియాడదగినది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ వంటి వివిధ భాషా చిత్రాలలో నటించి రికార్డు సృష్టించడంతో పాటు.. పద్మశ్రీ, కలైమామణి, నంది అవార్డులతో సహా పలు పురస్కారాలను అందుకున్న షావుకారు జానకి మరణం సినీ రంగానికి తీరని లోటు' అని అన్నారు. మా అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు స్పందిస్తూ.. 'లెజెండరీ నటి షావుకారు జానకి మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది. ఆమె హుందాతనం, గౌరవం, అద్భుతమైన నటనా ప్రస్థానం తరతరాలకూ నిలిచి ఉంటాయి. నేటి యువత ఆమె ఎంతటి గొప్ప మహోన్నతమైన వ్యక్తో తప్పకుండా తెలుసుకోవాలి. ఆమె కుటుంబసభ్యులకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అని రాసుకొచ్చారు.

# మత్స్యకారుడి ఆచూకీ కోసం గాలింపు ముమ్మరం

**అమరావతి,**

సముద్రంలో గల్లంతైన మత్స్యకారుడు అప్పన్న ఆచూకీ కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. మత్స్యశాఖ, మెరైన్ పోలీసులు, కోస్ట్‌గార్డ్ సమన్వయంతో విస్తృతంగా గాలింపు చేపట్టాలని సూచించారు. ఈనెల 16న 8 మంది మత్స్యకారులు చేపల వేటకు వెళ్లగా.. సముద్ర తీరం నుంచి 12 నాటికల్ మైళ్ల దూరంలో బోటు ప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో అప్పన్న గల్లంతయ్యారని అధికారులు మంత్రికి వివరించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఎఐపై పట్టు.. భవితకు మెట్టు!

కృత్రిమ మేధ (ఎఐ) విస్తరణతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాల భవిష్యత్తుపై చర్చ మొదలైంది. నిన్నటి వరకు మనిషి గంటల తరబడి చేసిన పనిని నేడు ఎఐ కొన్ని నిమిషాల్లో పూర్తి చేస్తోంది. కంటెంట్ రచన నుంచి సాఫ్ట్‌వేర్ కోడింగ్ వరకు, కస్టమర్ సేవల నుంచి డేటా విశ్లేషణ వరకు అనేక రంగాల్లో ఎఐ వినియోగం వేగంగా పెరుగుతోంది. దీంతో ఉద్యోగాలు పోతాయన్న ఆందోళన సహజమే. అయితే అసలు ముప్పు సాంకేతికతలో కాదు. దానికి అనుగుణంగా మన నైపుణ్యాలను మార్చుకోకపోవడంలో ఉంది. ఎఐ కొన్ని రకాల పునరావృత పనులను సులభంగా నిర్వహించగలదు. ఒకప్పుడు ఒక పనికి పలువురు ఉద్యోగులు అవసరమైతే.. ఇప్పుడు సాంకేతికత సహాయంతో అదే పనిని తక్కువ మంది పూర్తి చేయగలుగుతున్నారు. సంస్థలకు ఇది వ్యయ నియంత్రణ, వేగం, ఉత్పాదకతను పెంచే మార్గంగా కనిపిస్తోంది. ఫలితంగా సంప్రదాయ ఉద్యోగాల్లో మార్పులు తప్పనిసరిగా వస్తున్నాయి. అయితే ఎఐ మనిషిని పూర్తిగా భర్తీ చేస్తుందనే భయం అంతగా వాస్తవికం కాదు. సృజనాత్మక ఆలోచన, మానవీయ అనుభూతి, పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకునే సామర్థ్యం పరిమితమే. ఎఐ ఇచ్చిన సమాచారాన్ని పరిశీలించి, సరైనదేదో నిర్ణయించి, దానికి మానవీయ విలువను జోడించేది మనిషే. కృత్రిమ మేధ వేగంగా విస్తరిస్తుండటంతో ప్రపంచ ఉపాధి రంగం పెనుమార్పులకు లోనవుతోంది. మనిషి గంటల తరబడి చేసే పనులను ఎఐ ఆధారిత సాధనాలు నిమిషాల్లో పూర్తి చేస్తున్నాయి. కంటెంట్ తయారీ, సాఫ్ట్‌వేర్, కస్టమర్ సేవలు, డేటా విశ్లేషణ, అకౌంటింగ్, మార్కెటింగ్ వంటి రంగాల్లో దీని వినియోగం పెరుగుతోంది. దీంతో ఉద్యోగ భద్రతపై ఆందోళన కూడా పెరుగుతోంది. అయితే ఎఐ వల్ల ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఎంతమంది ఉద్యోగాలు కోల్పోయారన్న దానికి ఖచ్చితమైన గణాంకం లేదు. కంపెనీలు ఉద్యోగ కోతలకు ఎఐతోపాటు పునర్వ్యవస్థీకరణ, ఆర్థిక పరిస్థితులు, ఆటోమేషన్ వంటి పలు కారణాలను చూపుతున్నాయి. అమెరికాలో ఉద్యోగ కోతలను నమోదు చేసే ఛాలెంజర్, గ్రే, క్రిస్మస్ సంస్థ మాత్రం 2023 నుంచి ఎఐను ప్రత్యేక కారణంగా నమోదు చేస్తోంది. ఆ సంస్థ తాజా గణాంకాల ప్రకారం 2023 నుంచి 2025 చివరి వరకు అమెరికాలో 71,825 ఉద్యోగ కోతల ప్రకటనలకు ఎఐ కారణంగా పేర్కొన్నారు. ఇందులో 2025 లోనే 54,836 ఉద్యోగ కోతలు ఎఐతో అనుసంధానించబడ్డాయి. అంటే కేవలం రెండేళ్ల వ్యవధిలోనే ఎఐ ప్రభావం గణనీయంగా పెరిగిందని ఈ గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఈ సంఖ్యను ప్రపంచవ్యాప్తంగా ఎఐ వల్ల ఉద్యోగాలు కోల్పోయిన వారి సంఖ్యగా భావించడం సరికాదు. ఇవి అమెరికాలో కంపెనీలు ప్రకటించిన ఉద్యోగ కోతల గణాంకాలు మాత్రమే. అయినప్పటికీ భవిష్యత్తులో మార్పు ఎంత వేగంగా ఉండబోతుందో ఇవి సూచిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వేదిక అంచనాలు మరింత ఆసక్తికరంగా ఉన్నాయి. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక, ఆర్థిక, జనాభా, పర్యావరణ మార్పుల ప్రభావంతో 9.2 కోట్ల ఉద్యోగాలు కనుమరుగయ్యే అవకాశం ఉండగా, 17 కోట్ల కొత్త ఉద్యోగాలు ఏర్పడవచ్చని అంచనా వేసింది. అంటే మొత్తంగా 7.8 కోట్ల ఉద్యోగాల నికర పెరుగుదల ఉండొచ్చని పేర్కొంది. అందువల్ల సమస్య ఉద్యోగాలు పూర్తిగా అంతరించిపోవడమే కాదు. ఉద్యోగాల స్వరూపం మారడం. పాత నైపుణ్యాలకు డిమాండ్ తగ్గుతూ, ఎఐ, బిగ్‌డేటా, సైబర్ సెక్యూరిటీ, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సృజనాత్మక ఆలోచన, కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం వంటి మానవ నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతోంది. కాబట్టి ఎఐని ఉద్యోగాల శత్రువుగా చూడటం కంటే.. దానిని ఉపయోగించగల నైపుణ్యాన్ని పెంచుకోవడమే పరిష్కారం. విద్యా సంస్థలు, ప్రభుత్వాలు, కంపెనీలు ఉద్యోగులకు పునఃశిక్షణ, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి. నాస్కామ్- ఇండీడ్ విశ్లేషణ ప్రకారం భారత సాంకేతిక సంస్థల్లో ప్రస్తుతం 20 నుంచి 40 శాతం పని ఏదో ఒక రూపంలో ఎఐ సహాయంతో జరుగుతోంది. అదే సమయంలో మానవ పర్యవేక్షణ ఇంకా కీలకంగానే ఉందని నివేదిక పేర్కొంది. భారత ప్రభుత్వం కూడా పార్లమెంటులో ఇచ్చిన సమాధానంలో ఎఐ ప్రభావంతో కొన్ని ఉద్యోగాలు మారే అవకాశం ఉన్నప్పటికీ, అదే సమయంలో డేటా సైన్స్, డేటా క్యూరేషన్ వంటి రంగాల్లో కొత్త ఉద్యోగాలు ఏర్పడే అవకాశముందని పేర్కొంది. 2027 నాటికి భారత్‌లో ఎఐ నిపుణుల సంఖ్య 6-6.5 లక్షల నుంచి 12.5 లక్షలకు పైగా పెరుగుతుందని నాస్కామ్ అంచనాను ప్రభుత్వం ప్రస్తావించింది. ఇదే అసలు మార్పుకు సంకేతం. ఎఐ ఒకవైపు పునరావృతమైన, సులభంగా ఆటోమేట్ చేయగల పనులను తగ్గిస్తుంటే, మరోవైపు ఎఐని అభివృద్ధి చేయడం, నిర్వహించడం, పర్యవేక్షించడం, ఉపయోగించడం వంటి కొత్త అవకాశాలను సృష్టిస్తోంది. ముఖ్యంగా ఐటి రంగంలోని సాఫ్ట్‌వేర్ కోడింగ్, టెస్టింగ్, డేటా ప్రాసెసింగ్, కస్టమర్ సపోర్ట్ వంటి పనుల స్వరూపం మారుతోంది. అందుకే భవిష్యత్తులో 'ఎఐ వర్సెస్ మనిషి' కంటే 'ఎఐతో కలిసి పని చేసే మనిషి'కి ఎక్కువ ప్రాధాన్యం ఉండనుంది. ముఖ్యంగా యువత గుర్తించాల్సిన విషయం. డిగ్రీ, విద్యార్హతలతోపాటు ఎఐ సాధనాల వినియోగం, డేటా విశ్లేషణ, డిజిటల్ నైపుణ్యాలు, సృజనాత్మకత, కమ్యూనికేషన్, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంచుకోవాలి. ఉద్యోగం కోసం ఎదురు చూసే తరం కాకుండా.. మారుతున్న సాంకేతికతను ఉపయోగించుకుని కొత్త అవకాశాలను సృష్టించే తరం కావాలి. ప్రభుత్వాలు, విద్యాసంస్థలు కూడా ఈ మార్పును గుర్తించి యువతకు ఎఐ, డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణ అందించాలి. ఉద్యోగులకూ నిరంతర నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించాలి. సాంకేతిక విప్లవాలను ఆపడం సాధ్యం కాదు. వాటికి భయపడటం కూడా పరిష్కారం కాదు. మారుతున్న కాలానికి తగ్గట్టు మనల్ని మనం మార్చుకోవడమే అసలైన ఉద్యోగ భద్రత. రేపటి ఉద్యోగ ప్రపంచంలో ఎఐని భర్తీ చేసేది మనిషి కాదు. ఎఐని సమర్థంగా ఉపయోగించగల మనిషే ముందుంటాడు.



# గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన డీటీడీఓ మరియు ఎస్ఐ





భీమారం మండల కేంద్రంలోని బి.సి, ఎస్.సి సమీకృత బాలుర వసతి గృహం మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలను శుక్రవారం నాడు స్థానిక ఎస్.ఐ ఏ. రాజేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బాలుర వసతి గృహంలోని ప్రతీ గదిని పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం ఆశ్రమ పాఠశాల కి వెళ్ళి ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోజువారీ మెనూ సరిగా పాటిస్తున్నారా లేదా, ఆహారం రుచిగా, నాణ్యతగా ఉందో లేదో విద్యార్థులతో మాట్లాడి డిటిడిఓ యూ .సురేష్ ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదికి వెళ్ళి విద్యార్థులతో వారి చదువుల పురోగతి గురించి తెలుసుకున్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యం దిశగా సాగాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఉన్నత విద్య, భవిష్యత్ మార్గదర్శకాలపై పలు కీలక సూచనలు అందించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి (డిటిడిఓ) యు. సురేష్, ఎస్ఐ ఏ .రాజేందర్ , హాస్టల్ సంక్షేమాధికారి (హెచ్‌డబ్ల్యూఓ ) పురుషోత్తం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) చల్లా మహేశ్వర్ రెడ్డి, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కల్లు రూపా రెడ్డి హత్యకు నిరసనగా ఆసిఫాబాద్‌లో భారీ ఆందోళన




ఆసిఫాబాద్: కల్లు రూపా రెడ్డి హత్య ఘటనను నిరసిస్తూ కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (టిఆర్ఎస్ ఎంఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలలకు చెందిన మహిళా సిబ్బంది, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్లు రూపా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలు నిరసన వ్యక్తం చేస్తూ, ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రూపా రెడ్డి హత్యకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై హింస, దాడులు, హత్యలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మహిళలకు పూర్తి భద్రత కల్పించడంతో పాటు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నిరసనకారులు కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎంఏ ప్రతినిధులు, ప్రైవేట్ పాఠశాలల సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమం శాంతియుతంగా కొనసాగింది.

## వైభవంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు



శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. వరలక్ష్మీ దేవిని సకల సంపదలకు, సౌభాగ్యానికి అధిదేవతగా భావిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ముఖ్యంగా వివాహిత మహిళలు తమ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం కోసం ఈ వ్రతాన్ని భక్తిపూర్వకంగా నిర్వహిస్తారు. వ్రతం సందర్భంగా ఇళ్లను శుభ్రం చేసి, పూజా స్థలాన్ని ముగ్గులతో అలంకరిస్తారు. కలశాన్ని ఏర్పాటు చేసి, దానిపై అమ్మవారి ముఖాన్ని అలంకరించి పూలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. అనంతరం వరలక్ష్మీ దేవికి పంచామృత అభిషేకం, పూజ, అష్టోత్తర శతనామావళి, వ్రత కథా పఠనం నిర్వహిస్తారు. మహిళలు పరస్పరం వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటూ అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. వరలక్ష్మీ వ్రతం ద్వారా కుటుంబంలో ఐక్యత, సుఖశాంతులు, సంపద, సౌభాగ్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పట్టణాలు, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన గ్రామపంచాయతీ కార్యదర్శి

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. లింగయ్యపల్లె గ్రామపంచాయితీ కార్యదర్శి వరలక్ష్మి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఓ వ్యక్తి ఇంటి నిర్మాణానికి అనుమతి కోసం రూ.11 వేలు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు సమాచారం. లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు.. పంచాయతీ కార్యదర్శిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనతో జన్నారం మండలంలో కలకలం రేగింది..



## బీసీ రాజకీయ హక్కుల కోసం యువత ఉద్యమించాలి..

### బహుజన రాజ్యాధికార సాధనకు యువత ముందుకు రావాలి: మహేష్ వర్మ.

మంచిర్యాల: మంచిర్యాల నియోజకవర్గంలో బీసీ నాయకత్వం రాజకీయంగా మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు మహేష్ వర్మ అన్నారు. తన కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో రాజకీయ పార్టీల్లో సామాజిక వర్గాల ప్రాతినిధ్యంపై విస్తృతంగా చర్చ జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మహేష్ వర్మ మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం గణనీయమైన జనాభాను కలిగి ఉన్నప్పటికీ రాజకీయ నిర్ణయ ప్రక్రియలో, నాయకత్వ అవకాశాల్లో తగిన స్థాయిలో ప్రాతినిధ్యం లభిస్తుందా అనే అంశంపై అన్ని రాజకీయ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడకుండా నాయకత్వ అవకాశాలు కల్పించాలని కోరారు. బీసీ సామాజిక వర్గానికి నాయకత్వం వహించే సామర్థ్యం ఉందని ఆయన స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ నాయకులను ప్రోత్సహించి రాజకీయంగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి సామాజిక వర్గానికి సముచిత రాజకీయ భాగస్వామ్యం కల్పించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. బహుజన యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై చురుకుగా పనిచేయాలని



మహేష్ వర్మ పిలుపునిచ్చారు. బహుజన రాజ్యాధికార సాధన దిశగా యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా సంఘాలు, బీసీ నాయకులు, మేధావులు సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, నాయకత్వ అవకాశాలపై నిర్మాణాత్మకంగా చర్చించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీ సమాజం తన హక్కులు, అవకాశాలు, రాజకీయ భాగస్వామ్యంపై చైతన్యంతో ముందుకు సాగాలని కోరారు. త్వరలో బీసీ సంఘాల నాయకులు, మేధావులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మంచిర్యాల నియోజకవర్గంలో బహుజన రాజ్యాధికార సాధనలో బీసీ నాయకత్వం పాత్రపై విస్తృతంగా చర్చిస్తామని మహేష్ వర్మ తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు పాకాల దినకర్, పాడాల శివతేజ పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట





# యువరాజ్ సింగ్ కోచ్‌గా రెండో ఇన్నింగ్స్ !

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్, ప్రపంచకప్ విజేత యువరాజ్ సింగ్ కోచ్‌గా తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు. ఇప్పటికే మెంటార్‌గా ఆటగాళ్లకు దిశానిర్దేశం చేస్తున్న యువరాజ్ సింగ్.. ప్రొఫెషనల్ క్రికెట్‌లో అధికారికంగా ఇప్పటి వరకు కోచ్‌గా వ్యవహరించలేదు. అప్‌కమింగ్ ఐపీఎల్ 2027 సీజన్‌లో యువరాజ్ సింగ్ కోచ్‌గా అరంగేట్రం చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీకి హెడ్ కోచ్‌గా యువరాజ్ సింగ్ బాధ్యతలు చేపట్టబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే యువరాజ్ సింగ్ నియామక ప్రక్రియ పూర్తయిందని, ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే బాధ్యతలు స్వీకరిస్తాడని ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2027 మినీ వేలంలో యువరాజ్ సింగ్ పాల్గొంటాడని తెలుస్తోంది. హెడ్ కోచ్‌గా యువరాజ్ సింగ్‌కు కళ్లు చెదిరే పారితోషకం ఇచ్చేందుకు ఢిల్లీ యాజమాన్యం సిద్ధమైందని సమాచారం. రూ.9.5 కోట్ల భారీ వేతనంతో యువరాజ్ సింగ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఐపీఎల్ వర్గాలు పేర్కొన్నాయి. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే ఓ కోచ్ అందుకున్న అత్యధిక పారితోషకం ఇదే కావడం విశేషం. ఇప్పటి వరకు రికీ పాంటింగ్ పేరిట ఈ రికార్డ్ ఉంది. పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్‌గా రికీ పాంటింగ్ రూ.9 కోట్ల వేతనం అందుకుంటున్నట్లు సమాచారం. అతని తర్వాత స్టీఫెన్ ఫ్లేమింగ్ రూ.7.5 కోట్లు, లక్నో సూపర్ జెయింట్స్ డైరెక్టర్‌గా జహీర్ ఖాన్ రూ. 5 కోట్లు, రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ రూ.4.5 కోట్లు, ఆండీ ఫ్లవర్, జస్టిన్ లాంగర్ రూ.4 కోట్ల చొప్పున వేతనం తీసుకున్నట్లు సమాచారం. ఐపీఎల్ చరిత్రలోనే ఢిల్లీ క్యాపిటల్స్ ఇప్పటి వరకు టైటిల్ గెలవలేదు. యువరాజ్ సింగ్ పర్యవేక్షణలోనైనా ఆ ముచ్చట తీర్చుకోవాలనే ఉద్దేశంతో ఆ జట్టు ఉంది. రిషభ్ పంత్ తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరే అవకాశాలు ఉన్నాయి. లక్నో సూపర్ జెయింట్స్ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్న రిషభ్ పంత్.. తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్ సారథ్య బాధ్యతలు చేపడుతాడని ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ ఆరంభంలో మెరుగైన ప్రదర్శన చేసినా.. కీలక సమయంలో చేతులెత్తేసింది. 14 మ్యాచ్‌ల్లో 7 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో ఆరో స్థానంలో నిలిచింది.



# బీసీసీఐపై మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ ఆగ్రహం

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)పై మాజీ క్రికెటర్, 1983 ప్రపంచకప్ విన్నర్ కీర్తి ఆజాద్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్‌పై ఏజ్ ఫ్రాడ్ ఆరోపణలు వస్తున్నాయని, అతనిపై చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించాడు. జూనియర్ లెవెల్ క్రికెట్ సెలెక్షన్‌లో ఎంపికయ్యేందుకు మిథున్ మన్హాస్ ఏజ్ ఫ్రాడ్‌కు పాల్పడినట్లు జమ్మూ కశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ మాజీ జాయింట్ సెక్రటరీ సుదర్శన్ మెహతా ఆరోపించారు. మాజీ డీఎస్పీ అయిన సుదర్శన్ మెహతా.. మిథున్ మన్హాస్‌పై చర్యలు తీసుకోవాలని కోర్టును కూడా ఆశ్రయించారు. సబ్-జూనియర్, జూనియర్ విభాగాల్లోని నేషనల్ టోర్నీల ఎంపికకు అర్హత సాధించేందుకు మన్హాస్ రెండు వేర్వేరు పట్టిన తేదీలను సమర్పించారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రాథమిక విచారణ జరిపి సెప్టెంబర్ 3లోపు నివేదిక సమర్పించాలని జమ్మూలోని స్థానిక కోర్టు పోలీసులను ఆదేశించింది. ఈ న్యూస్ క్లిప్‌ను ఎక్స్ వేదికగా షేర్ చేసిన కీర్తి ఆజాద్.. బీసీసీఐ ఏం చేస్తుందని విమర్శలు గుప్పించాడు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఏం చేస్తోంది? ఏజ్ ఫ్రాడ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని అధ్యక్షుడిగా ఎన్నుకుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# 90 ఏళ్ల ఘనమైన నట వారసత్వం మాది

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. ఈ సందర్భంగా నాగార్జునతో పాటు అతడి కుమారులు వారి సినీ ప్రయాణం, కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అక్కినేని కుటుంబం నుంచి తొమ్మిది దశాబ్దాల సినిమా చరిత్ర కొనసాగుతుండటం పట్ల టాలీవుడ్ కింగ్ నాగార్జున సంతోషం వ్యక్తం చేశారు. లెగసీ అంటే కేవలం నటులుగా ఉండటం కాదని, మొత్తం సినిమా రంగానికే సేవ చేయడమని ఆయన స్పష్టం చేశారు. అక్కినేని నాగేశ్వరరావు అడుగుజాడల్లో తాను ప్రయాణించానని, ఇప్పుడు తన కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా అదే బాటలో నడుస్తున్నారని తెలిపారు. సృజనాత్మక రంగంలో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో చెబుతూ, షూటింగ్ సెట్స్‌లో ఎవరికోసం ఎప్పుడూ ఇబ్బంది కలిగించకూడదనే తన సిద్ధాంతాన్ని గుర్తుచేసుకున్నారు. 'శివ', 'గీతాంజలి' వంటి సాహసోపేతమైన చిత్రాలతో తాను ఎలా కొత్త మార్గాన్ని ఎంచుకున్నానో, అదే రీతిలో కుమారులు కూడా సొంత గుర్తింపు తెచ్చుకోవాలని నాగార్జున ఆకాంక్షించారు. నాగచైతన్య మాట్లాడుతూ.. దాదాపు 90 ఏళ్ల సినిమా ప్రయాణం కాలాతీతమైనదని, తాత నాగేశ్వరరావు, తండ్రి నాగార్జునల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చైతూ తెలిపారు. సినిమా పరిశ్రమలోకి వచ్చిన మొదట్లో తనకంటూ ఒక స్టైల్ వెతుక్కునే క్రమంలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొన్నానని, అయితే కాలక్రమేణా సినిమాపై ఉన్న ఇష్టంతో ఆ సవాళ్లను అధిగమించానని చెప్పారు. అక్కినేని కుటుంబం అందించిన లెగసీని కాపాడుకోవడం తమ బాధ్యత అని యంగ్ హీరో అఖిల్ అక్కినేని పేర్కొన్నారు. తమ కుటుంబం నుంచి వచ్చిన వారసత్వాన్ని 'బంగారు బ్యాటన్'తో పోల్చిన ఆయన, దానిని మరింత ముందుకు తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. తాత ఇచ్చిన వారసత్వాన్ని ఎప్పటికీ గుండెల్లో దాచుకుంటామని అఖిల్ భావోద్వేగంగా పంచుకున్నారు.

# మ్యూజికల్ డ్రామా..జగమే సంగీతం

టాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన మ్యూజికల్ డ్రామా సిరీస్ 'జగమే సంగీతం' ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ ప్రపంచవ్యాప్త ప్రీమియర్ తేదీని అధికారికంగా ప్రకటించింది. కర్ణాటక సంగీత నేపథ్యంతో రూపొందిన ఈ ఒరిజినల్ సిరీస్ సెప్టెంబర్ 4 నుంచి ప్రసారం కానుంది. ప్రముఖ హిందీ సిరీస్ 'బందిష్ బాండిట్స్' స్ఫూర్తితో తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్‌ను పల్నాటి సూర్య ప్రతాప్ సృష్టించి దర్శకత్వం వహించగా, సుష్మిత కొణిదెల నిర్మించారు. ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, మధుబాల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో అక్షయ్ లగుసాని, సుస్మితా శెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వంగాల సూర్య మనోజ్, శ్రావణి సముద్రాల, ఎ.ఆర్. ప్రభావ్ ఈ సిరీస్‌కు కథను అందించగా, విశాల్ చంద్రశేఖర్ అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. కర్ణాటక సంగీత సంప్రదాయాలను సమకాలీన శ్రుతులతో మేళవిస్తూ ఆయన అందించిన స్వరాలు ఈ కథకు ప్రాణం పోశాయని చెప్పవచ్చు. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాల్లో తెలుగుతో పాటు తమిళ డబ్బింగ్ వెర్షన్, ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది. ఈ కథ విషయానికొస్తే.. కర్ణాటక సంగీత వారసత్వాన్ని కలిగిన కుటుంబం మరియు దాని మూలాల చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. తన తాత గారి సంగీత వారసత్వాన్ని కొనసాగించాలనుకునే బాలు అనే యువకుడు.. కుటుంబ బంధాలు, రహస్యాలు, సాంప్రదాయ కట్టుబాట్ల మధ్య ఎలా నలిగిపోయాడనేదే ప్రధానాంశం. తన కుటుంబం నిర్మించిన ప్రతిష్టను కాపాడుకుంటూనే, తనకంటూ ప్రత్యేకమైన కళాత్మక స్వరాన్ని ఎలా కనుగొన్నాడనే భావోద్వేగ ప్రయాణాన్ని ఇందులో చూపించనున్నారు. సంగీతంలోని భావోద్వేగ శక్తిని చాటిచెప్పే హృద్యమైన కథే 'జగమే సంగీతం' అని, సంప్రదాయం, ఆశయం వంటి అంశాలను ఇది అద్భుతంగా అన్వేషిస్తుందని తెలిపారు. అలాగే నిర్మాత సుష్మిత కొణిదెల మాట్లాడుతూ.. సంగీతం కేవలం ఒక కళ మాత్రమే కాకుండా, ఆ కుటుంబంలోని ప్రేమ, సంఘర్షణలను తెలిపే భావోద్వేగ భాషగా ఎలా మారుతుందో ఈ సిరీస్ ద్వారా చూపిస్తున్నామని పేర్కొన్నారు. అసాధారణ నటీనటులతో తెరకెక్కిన ఈ సంగీత భరిత ప్రయాణాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆస్వాదిస్తారని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## బీసీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా వెంటనే రాజీనామా చేయాలి

### -- ఐలు నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్




**అక్షరకలం నల్గొండ**

?బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా అనుసరిస్తున్న ఏకపక్ష, అప్రజాస్వామిక, రాజకీయ పక్షపాత వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు ) నల్లగొండ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కోర్టు ప్రాంగణం ముందు ఐలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతుల శంకరయ్య మాట్లాడుతూ ప్రధాన విమర్శలు చేశారు. గత 14 ఏళ్లకు పైగా బీసీఐ చైర్మన్‌గా కొనసాగుతూ, స్వతంత్ర చట్టబద్ధమైన సంస్థలో అధికారాన్ని వ్యక్తిగతంగా కేంద్రీకరించడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. బీసీఐ ఏ రాజకీయ పార్టీకి లేదా ప్రభుత్వానికి అనుబంధ సంస్థ కాదని, దేశంలోని న్యాయవాదులందరికీ ప్రాతినిధ్యం వహించాల్సిన స్వతంత్ర సంస్థ అని స్పష్టం చేశారు. బీసీఐ అధికారిక పదవిని, లెటర్‌హెడ్‌ను రాజకీయ ప్రకటనలకు ఉపయోగించడం ద్వారా సంస్థ విశ్వసనీయత దెబ్బతింటోందని విమర్శించారు.? నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 2026 బ్యాచ్ పట్టభద్రులను న్యాయవాదులుగా నమోదు చేయవద్దని రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు ఆదేశాలు ఇవ్వడం పూర్తిగా చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు శాంతియుతంగా అభిప్రాయం తెలిపినందుకు మొత్తం బ్యాచ్‌ను శిక్షించడం న్యాయవాదుల చట్టం-1961 నిబంధనలకు విరుద్ధమన్నారు. ఈ ఆదేశాలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పినప్పటికీ, విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన బాధ్యత నుంచి చైర్మన్ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర బార్ కౌన్సిళ్ల స్వతంత్రతలో జోక్యం చేసుకోవడం, ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తులను నామినేషన్ల ద్వారా నియమించడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ?న్యాయవిద్య ప్రమాణాలు, కళాశాలల తనిఖీలు, అనుమతులు మరియు విరాళాల సేకరణపై వస్తున్న తీవ్రమైన ఆరోపణలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని ఐలు డిమాండ్ చేసింది. బీసీఐ కోల్పోయిన గౌరవాన్ని, విశ్వసనీయతను పునరుద్ధరించాలంటే మనన్ కుమార్ మిశ్రా వెంటనే రాజీనామా చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పందెనపల్లి బ్రహ్మాచారి, జిల్లా నాయకులు డి. నర్సాజి, భీమగాని గణేష్, ఎన్. రాములు, పి. శేఖర్, దుర్గాప్రసాద్, మురళీకృష్ణ, నాగరాజు, స్వామినాథ్, సతీష్, నితీష్, రతన్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## పట్టణ అధ్యక్షుడిగా టంటం రాఘవేందర్



**అక్షరకలం బీబీనగర్**

బిబినగర్ కాంగ్రెస్ పార్టీ నూతన పట్టణ శాఖ అధ్యక్షుడిగా నియమితులైన టంటం రాఘవేందర్ ను బిబినగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పసర్పంచ్ గోలీ నర్సింహ రెడ్డి వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, పాశం కవితా మహిపాల్, మంగ అశోక్, సోమ శివకుమార్, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డ శ్రీనివాస్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మార్కెట్ యార్డులో ధాన్యం చోరీ..!

### -- బ్లాక్‌మెయిలింగ్‌తో బంగారం తాకట్టు పెట్టించి మరీ వసూళ్లు.!!

**అక్షరకలం,చండూరు**

మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డులో భారీగా ప్రభుత్వ ధాన్యం చోరీకి గురైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతుండగా, దీని చుట్టూ వెలుగుచూస్తున్న విస్తుపోయే నిజాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ ఆస్తి మాయమవుతున్న విషయాన్ని గమనించిన కొందరు యువకులు, వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి బాధ్యులపై చర్యలు తీయించాల్సింది పోయి, తమ స్వప్రయోజనాల కోసం ఆ విషయాన్ని వాడుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ యువకులు ధాన్యం చోరీకి పాల్పడిన వ్యక్తిని బెదిరించి భయపెట్టి లక్షలాది రూపాయలు డిమాండ్ చేయగా, సదరు దొంగ తన వద్ద ఉన్న బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి మరీ ఆ మొత్తాన్ని వారికి చెల్లించినట్లు ప్రచారం జరుగుతోంది. అసలు ఎంత పరిమాణంలో ప్రభుత్వ ధాన్యం మాయమైంది, ఈ చోరీ వెనుక ఇంకా ఎవరెవరి హస్తం ఉంది, అలాగే బాధ్యత మరచి బెదిరింపులతో భారీగా డబ్బులు గుంజిన యువకులు ఎవరు అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ వ్యవహారంపై పోలీసులు నిష్పాక్షికంగా సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ ధాన్యం చోరీకి పాల్పడిన వారితో పాటు, నేరాన్ని కప్పిపుచ్చి అక్రమ వసూళ్లకు తెగబడిన వారిపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.




# ప్రభుత్వ సంక్షేమ ఫలాల అందజేతయే లక్ష్యం

### --జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

### --లోక్యతండాలో ఇంటింటికీ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్

### -- తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ అందించడమే లక్ష్యంమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం, లోక్యతండ గ్రామాన్ని సందర్శించి ఇంటింటా కాలినడకన తిరుగుతూ గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ అందించడమే తమ లక్ష్యమన్నారు.గ్రామ సమస్యలు, ముఖ్యంగా ఎస్ సి,ఎస్టీ వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.గ్రామ పర్యటనలో ముందుగా దాస్ అనే రైతును కలెక్టర్ పలకరిస్తూ ఎంత భూమిలో పంట సాగు చేస్తున్నారని? అడిగి తెలుసుకున్నారు. ఒక ఎకరం భూమిలో సాగు చేస్తున్నట్లు రైతు తెలపగా, మరో ఎకరంలో కందులు వంటి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. వర్షపాతం తక్కువగా ఉన్న పరిస్థితుల్లో తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని సూచించారు. గ్రామానికి చెందిన మరో వ్యక్తి తనకు పింఛన్ రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, పరిశీలించి పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం గ్రామంలో 43 పింఛన్లు ఉండగా అదనంగా మరో 13 పింఛన్లు మంజూరు చేయనున్నట్లు,





తెలిపారు. గ్రామంలో మంచినీటి సమస్యను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సుమారు 40 కుటుంబాలకు నల్లా కనెక్షన్లు లేవని తెలిపారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి నీటి సరఫరా లైన్‌ను పరిశీలించి ఓహెచ్‌ఎస్‌ఆర్‌కు కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి నీటి సమస్యను తెలుసుకున్న ఆయన, ప్రతి కుటుంబం ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టాలని ఎంపీడీవోను ఆదేశించారు. గుడిసెలో నివసిస్తున్న ధనావత్ కృష్ణకుమారి ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలపగా, కలెక్టర్ వెంటనే ఆన్‌లైన్‌లో వివరాలను పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయించామని తెలిపారు. గ్రామంలో అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు రెండు డ్రైనేజీ పనులను మంజూరు చేసినట్లు తెలిపారు. పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీలో తీర్మానం చేసుకుని పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు సోమవారం నుండి యూనిఫారాలు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.గ్రామంలో వీవో భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన స్థలాలను ఆర్డీవో సర్వే చేసి పనులు ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజీల్లో వేయవద్దని, పారిశుద్ధ్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో పాటించే పరిశుభ్రత భావితరాలకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. . పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, కిచెన్ షెడ్ నిర్మాణం, పెయింటింగ్ పనులకు అంచనాలు సిద్ధం చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. ఆశా కార్యకర్తలను కలిసి పిల్లలందరికీ అన్ని రకాల టీకాలు వేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ పర్యటనలో చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తు ఏ తరగతి చదువుతున్నారు? చదువు ఎలా సాగుతోంది? అని అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పర్యటనలో ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ జి .ప్రమీల జ్యోతి కాంతారావు, కార్యదర్శి నాగరాజు, ఎస్టి సంగం శ్రీనివాస్ నాయక్, కాంతారావు, గ్రామస్తులు ఉన్నారు.

# భూసేకరణ, పరిహారం ప్రక్రియలను వేగవంతం చేయాలి..--- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇదే విషయమై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 8 ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ నిధులు విడుదలైనందున, ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడి పరిష్కరించాలని చెప్పారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర నీటిపారుదల,





పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని వెల్లడించారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ, ఏ ఎమ్మార్పీ ఎస్ఈ జె. సాల్మన్ రాజు, తదితరులు హాజరయ్యారు.

## గాదె నరేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్వి నాయకులు

**అక్షరకలం బిబినగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి తల్లి గాదె లక్ష్మమ్మ గత వారం రోజుల క్రితం పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు ఒగ్గు శివ కుమార్ లక్ష్మీదేవిగూడెంలోని వారి నివాసానికి చేరుకుని, నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు, వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. ?ఈ పరామర్శించిన వారిలో బిఆర్ఎస్వి భువనగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎండీ. మున్నా, బిఆర్ఎస్వి బీబీనగర్ మండల అధ్యక్షులు వచ్చిమాట్ల వంశీ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు జిలకపల్లి బాలరాజ్, పళ్ళ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

**అక్షర కలం, చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖలో వృత్తిపరమైన పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడం,ప్రజలకు మెరుగైన సేవలు అందించడం,పోలీస్ స్టేషన్‌ల పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించడం లక్ష్యంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ జనరల్ డైరీ ఎంట్రీలు,సిసిటిఎన్ ఎస్,పనితీరు పోలీస్ స్టేషన్ నిర్వహణ,వివిధ రిజిస్టర్లు,రికార్డులు,ఇతర కార్యాచరణ అంశాలను సమగ్రంగా పరిశీలించారు.స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ,సిబ్బంది పనితీరు,మొత్తం పోలీస్ స్టేషన్ కార్యకలాపాలను సమీక్షించారు.అన్ని చట్టబద్ధమైన రికార్డులు,రిజిస్టర్లు,డిజిటల్ ఎంట్రీలను కచ్చితంగా,క్రమబద్ధంగా,ఎప్పటికప్పుడు నవీకరించి నిర్వహించాలని ఎస్పీ సిబ్బందికి ఆదేశించారు.పారదర్శకమైన,జవాబుదారీతనంతో కూడిన సమర్థవంతమైన పోలీసింగ్‌కు సరైన రికార్డుల నిర్వహణ అత్యంత కీలకమని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు,సందర్శకుడితో మర్యాదగా ఓర్పుతో,గౌరవ ప్రదంగా,స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.ప్రజల సమస్యలను సానుభూతితో స్వీకరించి,చట్టపరమైన నిబంధనల ప్రకారం వాటిని వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా సోషల్ మీడియా వేదికలను సమర్థవంతంగా వినియోగించి ప్రజల్లో నేరాలపై అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు.నేరస్తులు అనుసరిస్తున్న కొత్త పద్ధతులు,సైబర్ మోసాలు,ఇతర నేరాల తీరు మరియు వాటి నుంచి ప్రజలు తమను తాము రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు,నివారణ చర్యలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.నేరం జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా,నేరాలను ముందుగానే నివారించడం,ప్రజలతో సమన్వయం పెంపొందించడం,సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం,నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పించడం ఆధునిక పోలీసింగ్‌లో కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. క్రమశిక్షణ,నిజాయితీ,వృత్తి నైపుణ్యం,సమగ్ర రికార్డుల నిర్వహణ మరియు ప్రజల పట్ల మర్యాదపూర్వక ప్రవర్తన సమర్థవంతమైన పోలీసింగ్‌కు ప్రాథమిక సూత్రాలని ఎస్పీ స్పష్టం చేశారు.ప్రతి పోలీస్ సిబ్బంది పూర్తి బాధ్యత,అంకితభావం,వృత్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ రెడ్డి,సీఐ మన్మథ కుమార్,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# వంగపల్లి లో భూవివరాలు, సర్వే రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి అక్షర కలం



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని భూసంబంధిత వివరాలు, సర్వే రికార్డులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని ఆయా సర్వే నంబర్లకు సంబంధించిన భూవివరాలు, సరిహద్దులు మరియు రికార్డులను పరిశీలించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి, భూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా ఏడీ (సర్వే) సుజాత, యాదగిరిగుట్ట తహసీల్దార్ మరియు వంగపల్లి రెవెన్యూ పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం



అక్షర కలం, చౌటుప్పల్

చౌటుప్పల్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మి వ్రతం వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ వేద మంత్రోచ్ఛరణలతో అమ్మవారి వ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ పురపాలక మహిళా భక్తులు తమ సౌభాగ్యం నిండు నూరేళ్లు ఉండాలని అమ్మవారిని కోరుకుంటూ నిర్వహించేదే శ్రీ వరలక్ష్మి వ్రతం. ఈ సందర్భంగా దేవాలయంలో వందలాది మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మోగుదాల పావని రమేష్ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు వరకాల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, గగులోతు అరుణ శంకర్ నాయక్, దాడి యశ్వంత్ రెడ్డి, ట్రినిటీ విద్యాలయాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, పెద్ది స్వాతి కిషోర్ శర్మ, ఉప్పల కుసుమ, చింతల విజయలక్ష్మి, చింతల కరుణ, ఉప్పల దీపిక, పల్సర్ శ్రావణి, జక్కర్తి స్వాతి, దేవరపల్లి కరుణశ్రీ, దాచేపల్లి లక్ష్మి, దాచేపల్లి రమాదేవి, సింగరికొండ శైలజ, గర్దాసు లక్ష్మి, పారా అనసూయ, మిరియాల లక్ష్మీ ప్రియ, మొగుదాల వెంకటేష్ గౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి, కాసాని అయిలమ్మ, మునుకుంట్ల జయమ్మ, బడుగు గౌరీశ్వరి, బొబ్బిళ్ళ యశోద, చింతకింది ప్రవళిక, సుర్వి జంగమ్మ, రేగలగడ్డ శిరీష, సుర్వి నికిత, బాలగోని ప్రగతి, తదిత పాల్గొన్నారు.

## చిట్యాలలో 'ట్రస్మా' నిరసన ర్యాలీ

--నాగార్జున గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్యపై తీవ్ర ఆగ్రహం



అక్షరకలం చిట్యాల

మల్లేపల్లి నాగార్జున గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి రూపా రెడ్డి దారుణ హత్యను ఖండిస్తూ చిట్యాల పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితులను కఠినంగా శిక్షించాలంటూ, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందికి భద్రత కల్పించాలని కోరుతూ పోలీస్, మున్సిపల్ అధికారులకు మెమోరాండం సమర్పించారు. ?ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్యకు బాధ్యులైన నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, సిబ్బందికి తగిన భద్రతా చర్యలు చేపట్టాలి. ?పాఠశాలల వద్ద భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. యాజమాన్యాలు, ఉపాధ్యాయులపై బెదిరింపులు లేదా దాడులు జరిగితే తక్షణమే ప్రత్యేక భద్రత కల్పించాలి. ఉపాధ్యాయుల భద్రత -- విద్యా వ్యవస్థకు భద్రత అనే భావనతో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి. ఈ కార్యక్రమంలో ట్రస్మా మండల అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, నాయకులు గట్టు అలెగ్జాండర్ రెడ్డి, పెద్ది నరేందర్, ప్రకాష్, జె వేణుగోపాల్ రెడ్డి, బొడిగె విజయ్, బొడిగె రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నీళ్ల ద్రోహం

--ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నిప్పులు
--పోతిరెడ్డిపాడు నీటి తరలింపు తక్షణమే నిలిపివేయాలి
--ఏఎంఆర్పీ కెనాల్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా

అక్షరకలం దేవరకొండ

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ల విషయంలో రైతులకు నమ్మకద్రోహం, మోసం చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎగువ ప్రాంతాల నుంచి కృష్ణా నదికి సమృద్ధిగా నీరు వస్తున్నప్పటికీ, నాగార్జున సాగర్‌కు చుక్క నీరు రాకుండా అడ్డుకుని పోతిరెడ్డిపాడు ద్వారా భారీగా నీటిని తరలిస్తున్నారని ఆరోపించారు. పీఏ పల్లి మండలం గణపురం స్టేజ్ సమీపంలోని ఏఎంఆర్పీ మెయిన్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ గేట్ల వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోతిరెడ్డిపాడు నుంచి నిత్యం సుమారు 25 వేల క్యూసెక్కుల నీటిని తరలిస్తుంటే నాగార్జున సాగర్‌కు నీరు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని రవీంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగార్జున సాగర్ పూర్తిస్థాయిలో నిండేంత వరకు పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అటు సాగర్‌ను ఖాళీగా ఉంచి, ఎవరి ఆదేశాలతో నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయోజనాల కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్నారని రవీంద్ర కుమార్ ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వం పొరుగు రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ లొంగిపోయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద రైతులకు రెండు పంటలకూ సమృద్ధిగా సాగునీరు అందించామని గుర్తుచేశారు. ప్రభుత్వానికి నిజంగా రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రెండు పంటలకు నీళ్లు విడుదల చేయవచ్చని పేర్కొన్నారు. స్థానిక చెరువులు, కుంటలు ముందుగా నింపాల్సిందే ఏఎంఆర్పీ రిజర్వాయర్ నీటితో గుడిపల్లి, పీఏ పల్లి మండలాల్లోని చెరువులు, కుంటలను ముందుగా నింపాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత రైతాంగం ప్రధానంగా భూగర్భ జలాలపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని, చెరువులు ఎండిపోవడంతో భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా ప్రజలకు, పశువులకు తాగునీటి ఎద్దడి ఏర్పడుతోందన్నారు. నల్గొండ పట్టణానికి తాగునీటిని తరలించడంతో పాటు స్థానిక మండలాల చెరువులను తప్పనిసరిగా నింపాలన్నారు. జిల్లా మంత్రి వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక ప్రాంతాల నీటి అవసరాలను విస్మరించడం విచారకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు నల్లమట్టి వ్యాపారంపై ఉన్న ప్రేమ, శ్రద్ధ రైతుల ప్రయోజనాలపై లేదని రవీంద్ర కుమార్ ఎద్దేవా చేశారు. స్థానిక రైతాంగం, ప్రజల తాగు, సాగునీటి కష్టాలను తీర్చడానికి ప్రభుత్వం వెంటనే ఏఎంఆర్పీ నీటితో స్థానిక చెరువులను నింపాలని, సాగునీటి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, మండల అధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి, సీనియర్ నాయకులు కటికనేని మాధవ రావు, తోటకూరి పరమేష్, మద సుధాకర్ గౌడ్, సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, నగేష్, రమావత్ కిషన్, అర్వపల్లి నర్సింహ, బొడ్డుపల్లి మహేందర్, దీపావత్ నరేందర్, ఎర్ర యాదగిరిలతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు చేసిన ఘనత పువ్వాడ అజయ్ కుమార్ కే దక్కుతుంది ..మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం జర్నలిస్టులకు 23 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, అందుకు సంబంధించి జీవో జారీ చేసిన ఘనత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించి, వారి చిరకాల కోరికను నెరవేర్చేందుకు పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని కృషి చేశారని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా ఉన్న సమయంలో 23 ఎకరాల భూమికి రాష్ట్ర కేబినెట్ నుంచి ఆమోదం తీసుకుని, ఆ స్థలాన్ని హౌసింగ్ సొసైటీకి బదలాయిస్తూ జీవో జారీ చేయించారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సంక్షేమం విషయంలో విఫలమైందని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పువ్వాడ తీసుకున్న చొరవ చేసిన కృషి ఫలితంగా మంజూరైన ఇళ్ల స్థలాలను జర్నలిస్టులకు కేటాయించే ప్రయత్నం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని ఆరోపించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాత్రమేనని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.

## ప్రీ ప్రైమరీ నియామకాలు వెంటనే చేపట్టాలి

-- డిఈఓ కార్యాలయాల వద్ద టీఎస్ యుటిఎఫ్ నిరసన
-- నోటిఫికేషన్ ఇచ్చి రెండు నెలలైనా పూర్తి చేయకపోవడంపై ఆగ్రహం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నల్గొండ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన 124 ప్రీ ప్రైమరీ సెక్షన్లకు ఇన్స్ట్రక్టర్లు, ఆయాల నియామకాన్ని వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం డిమాండ్ చేశారు. నియామకాల ప్రక్రియలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రారంభించినప్పటికీ, నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేసిన 124 పాఠశాలల్లో నియామక ప్రక్రియను పూర్తి చేయకపోవడం దారుణమన్నారు. నోటిఫికేషన్ ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ భర్తీ చేయకపోవడంతో పాఠశాలల్లో చేరిన విద్యార్థుల విద్యాబోధన తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై అదనపు భారం పడి వారి బోధనకు కూడా ఆటంకం కలుగుతోందన్నారు.




అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా, చట్టానికి లోబడి బాధ్యతాయుతంగా పనిచేసి నియామక ప్రక్రియను వెంటనే ముగించాలని కోరారు. ?టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాస చారి మాట్లాడుతూ.. వెంటనే చర్యలు తీసుకుని ఇన్స్ట్రక్టర్లు, ఆయాలను నియమించకపోతే జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. నిరసన అనంతరం నాయకులు డిఈఓ కార్యాలయంలోనూ, కలెక్టరేట్ లోనూ వినతిపత్రాలు సమర్పించారు. ?ఈ కార్యక్రమంలో ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, జిల్లా కోశాధికారి వద్ద్య రాజు, జిల్లా కార్యదర్శులు యాట మధుసూదన్ రెడ్డి, గేర నరసింహ, మోర్తాల శ్రీనివాసరెడ్డి, మురళయ్య, నలపరాజు వెంకన్న, ఏ. చిన్న వెంకన్న, కొమరాజు సైదులు, ఆడిట్ కమిటీ సభ్యులు నరసింహమూర్తి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి నర్రా సరళ, భాను ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ యరనాగుల సైదులు, రాగి రాకేష్, సి.హెచ్. రవీందర్, దాసరి ప్రభాకర్, పద్మ, రమణమ్మ, సూర్య కళ, సంధ్య, రమణ, నాగయ్యలతో పాటు వివిధ మండలాల బాధ్యులు, నాయకులు, మెరిట్ లిస్ట్ లో ఉన్న అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాబుద్ధులు నేర్పిన ప్రిన్సిపాల్‌నే హతమార్చడం దారుణం

రాయికల్ ఆగస్టు 21(అక్షర కలం): నల్గొండ జిల్లాలో ప్రిన్సిపాల్ శ్రీమతి రూపారెడ్డిని ఆమె వద్దే చదువుకున్న విద్యార్థులే దారుణంగా హత్య చేయడం అత్యంత విషాదకరమని ప్రగతి హైస్కూల్ ప్రిన్సిపాల్ బాలే శేఖర్ అన్నారు. రూపారెడ్డి మృతికి సంతాపంగా ప్రగతి పాఠశాలలో ప్రార్థనా సమయంలో విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలే శేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, మానవతా విలువలను నేర్పేది ఉపాధ్యాయులేనని అన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువునే విద్యార్థులు హతమార్చడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థుల్లో నైతిక విలువలు, గురువుల పట్ల గౌరవ భావం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన విద్యార్థులు, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## రూపా రెడ్డి హత్య కేసు ఛేదన

నల్లగొండ పోలీసులకు ప్రశంసల వెల్లువ



అక్షరకలం దేవరకొండ

నల్లగొండ జిల్లాను తీవ్ర కలకలానికి గురిచేసిన ఉపాధ్యాయురాలు రూపా రెడ్డి హత్య కేసును జిల్లా పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. కేసు దర్యాప్తులో అంకితభావం ప్రదర్శించి, రాత్రింబవళ్లు శ్రమించి నిందితులను గుర్తించిన పోలీసు బృందాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఘనంగా అభినందించాయి. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేతృత్వంలో ఏర్పాటైన దర్యాప్తు బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ప్రతి ఆధారాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. ఎస్పీ పకడ్బందీ వ్యూహంతో కేసును వేగవంతంగా కొలిక్కి తీసుకురావడంతో స్థానికుల్లో, పాఠశాల వర్గాల్లో వ్యక్తమవుతున్న భయాందోళనలు తొలగిపోయాయి. పోలీసుల వేగవంతమైన స్పందన తమకు ఎంతో ధైర్యాన్ని, భరోసాను నింపిందని ఉపాధ్యాయులు భావోద్వేగంతో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి త్వరితగతిన న్యాయం జరిగేలా చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేసి, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సకాలంలో నేరాన్ని ఛేదించి, ప్రజల్లో నమ్మకాన్ని నింపిన నల్లగొండ జిల్లా పోలీసు బృందానికి, ఎస్పీ శరత్ చంద్ర పవార్‌కు వివిధ వర్గాల నుంచి అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నియామకం

### మహిళలకు ప్రాధాన్యత శూన్యం

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లాలో డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ)ని శు క్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఉత్తర్వులను, యాదాద్రి భువనగిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సురేష్ శుక్రవారం ప్రకటించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో జిల్లాలోని గౌరవ ప్రజా ప్రతినిధులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులతో పాటు జిల్లా ఎస్పీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా సంక్షేమ శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఈ కమిటీ లో సభ్యులుగా ఉంటారు. అదేవిధంగా సామాజిక దృక్పథం, ప్రజా సమస్యలు, ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ, బాధితుల సమస్యలపై అవగాహన కలిగిన జిల్లా పరిధిలోని ఎనిమిది మందిని కమిటీ సభ్యులుగా నియమిస్తారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కమిటీ మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ లో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం పట్ల మహిళా నాయకురాళ్ళు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కమిటీ సమావేశాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన బాధితుల హక్కుల పరిరక్షణ, వారిపై దాడుల నివారణ, నిందితులపై కఠిన చర్యలు, బాధితులకు పునరావాసం కల్పించడం, నష్టపరిహారం అందించడం తదితర అంశాలపై కమిటీ సమావేశాల్లో సమీక్షించి తగిన నిర్ణయాలు తీసుకుంటారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణ పనులు ప్రారంభం..

**- వాహనదారులు రహదారి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలి.....**

**- వాహనదారులు పోలీసుల సూచనలను పాటించాలి....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

**మెదక్,ఆగస్టు 21(అక్షర కలం)**

రైల్వే ఓవర్ బ్రిడ్జి ( ఆర్ఓబి ) నిర్మాణ పనులు తేది: 23.08.2026 అర్ధరాత్రి 12.00 గంటల నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ వాహనదారులు రహదారి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ చేగుంట (గాంధీ చౌక్) నుండి మెదక్ వెళ్ళు రోడ్డు నకు గల రైల్వే ఓవర్ బ్రిడ్జి ( ఆర్ఓబి ) నిర్మాణ పనులు తేది: 23.08.2026 అర్ధరాత్రి 12.00 గంటల నుండి ప్రారంభమగుననీ, ఈ కారణంగా చేగుంట నుండి మెదక్ (రాజ చీ. 22కి) వద్ద రహదారి రాకపోకలను



నిర్మాణ పనులు పూర్తి అయ్యా వరకు తాత్కాలికముగా నిలిపివేయడం జరుగుతుందని వాహనదారులు ఈ దిగువ చూపబడిన ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోవాలని కలెక్టర్ వెల్లడించారు. ద్వి మరియు త్రి చక్ర వాహనములు వినియోగించుకోవలసిన మార్గం గురించి కలెక్టర్ వివరిస్తూ ఎల్ సి గేటు వద్ద ఉన్న సీసీ రోడ్ నుండి పాత నేషనల్ హైవే చేగుంట పట్టణ సరిహద్దు అనగా ప్రస్తుత ఆర్ యు బి నుండి బస్సు స్టాప్ ఎదురుగా గల వెంచర్ మీదుగా వెళ్ళవలనని చెప్పారు. కార్లు, బస్సులు, డి.సి. యం. వ్యాన్లు మరియు ఇతర వాహనములు నార్సింగి నుండి శంకరంపేట (ఆర్) (వయ మిర్జాపల్లి) డబుల్ రోడ్డు మార్గము ద్వారా వెళ్ళుటకు నిర్దేశించామని తెలిపారు . ట్రాక్కులు మరియు భారీ వాహనములు రామాయంపేట నుండి లేదా నర్సాపూర్ మార్గము నుండి వెళ్ళవలెనని చెప్పారు, అలాగే కార్లు, బస్సులు మరియు డి.సి.యం. వ్యాన్లు ఇతర వాహనములు ఇతర మార్గాలను గలను ద్వారా కూడా వినియోగించుకోవాలన్నారు.మాసాయిపేట నుండి మెదక్ ప్రయాణించే వాహనములు శంకరంపేట(ఆర్) వయా ధర్పల్లి రోడ్ నుండి వెళ్ళుటకు సూచించడం జరిగిందన్నారు. తూప్రాన్ నుండి మెదక్ ప్రయాణించే వాహనములు వెల్దుర్తి - ఉప్పులింగాపూర్ - గవ్వలపల్లి ద్వారా వెళ్ళుటకు నిర్ణయించామన్నారు. కావున జిల్లా ప్రజలు ఇట్టి ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోగలరు. పోలీసుల సూచనలను పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

## నూతన చేయూత పింఛన్ల కొరకు లబ్ధిదారు దరఖాస్తులు చేసుకోవాలి....

**- చివరి తేదీ ఆగస్టు 31 వరకు....**

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

**మెదక్, ఆగస్టు 21(అక్షర కలం)**

చేయూత పింఛన్ల దరఖాస్తుల పరిష్కారం కోసం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు, అలాగే ఈనెల 26వ తేదీన దివ్యాంగుల కొరకు ప్రత్యేక యు డి ఐ డి శిబిరం నిర్వహిస్తున్నట్లు, చేయూత పింఛన్ల దరఖాస్తులు మండల మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేయూత పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ పై జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ కొత్త చేయూత పింఛన్లు దరఖాస్తులు మండల, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులుస్వీకరించబడుతున్నాయని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైన ఎడల వెంటనే దరఖాస్తుదారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు.8008556 112 చేయూత పెన్షన్లు హెల్ప్ డెస్క్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.ఇంకా ఎవరైనా దివ్యాంగులు యూ డి ఐ డి ధ్రువీకరణ పత్రం లేనియెడల వారు తక్షణమే మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసుకున్న ఎడల ఆగస్టు 26వ తేదీన మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో జి జి హెచ్ లో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న వారు మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఏదైనా ధృవీకరణ పత్రం లేనియెడల వెంటనే సంబంధిత అధికారుల దగ్గరకు వెళ్లి తక్షణమే తీసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ధ్రువీకరణ పత్రాలు తీసుకునేటప్పుడు ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే కలెక్టరేట్లో ఉన్న హెల్ప్ డెస్క్ సహాయకారిణిగా పనిచేస్తుందని,సమస్య ఉన్నట్లయితేవెంటనే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు.అర్హులైన వారు చేయూత పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని వీరికి ప్రభుత్వ యంత్రాంగం సహాయకారిణిగా పనిచేస్తుందన్నారు. లబ్ధిదారుల చేసుకున్న దరఖాస్తులను సకాలంలో తీసుకొని వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సంబంధిత ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు.



## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 21:**

చిన్నకోదూర్ మండలం పెద్దకోదూర్ గ్రామానికి చెందిన సుద్దాల పోచయ్య మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ స్పందించారు. మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తూ ఈరోజు 50 కిలోల బియ్యాన్ని పంపించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పూజల హరికృష్ణ తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నరు. ఈ కార్యక్రమంలో 3వ వార్డ్ మెంబర్ నాయిని రవి, ఏఎంసి వైస్ ఛైర్మన్ బుస్స రాజశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు లహరి, ఏఎంసి డైరెక్టర్ వినోద్,విజయ్ కుమార్,సలీం,మండల నాయకులు చిరంజీవి, పాల్గొన్నారు.

## సంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 21:**

సిద్దిపేట పట్టణంలోని సంతోషి మాత ఆలయాన్ని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సందర్శించారు.ఈ సందర్భంగా సంతోషి మాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, సంతోషి మాత ఆలయ కమిటీ సభ్యులు పూజల హరికృష్ణ ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆలయ అభివృద్ధికి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని పూజల హరికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంప చంద్ర్ చొప్పదండి రాము చింత సంతోష్,కె. బ్రహ్మంజిల్లా రజిత,రవి,కంటి జయప్రద,బండి మమత,కాంగ్రెస్ పార్టీ నాయకులు,డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,కొత్త మహిపాల్ రెడ్డి,ఎర్ర మహేందర్దేశెట్టి నరేష్,,పవన్, నాగరాజు,వెంకటేశ్వరా ఆలయ కమిటీ సభ్యులు ఉప్పెరెట్ల సంతోష,అరవింద్,సుధీర్,లహరి,రజని,సన,కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## "30 ఏళ్లు కాంగ్రెస్‌లో పదవులు చేసి.. ఇప్పుడు నాయకులపైనే విమర్శలా?"

**- అరిగే రమేష్‌పై కొల్చారం కాంగ్రెస్ నేతల ఫైర్..**

**- ఆధారాలతో నిరూపించాలని సవాల్....**

**కొల్చారం, ఆగస్టు 21( అక్షర కలం)**

కాంగ్రెస్ పార్టీలో మూడు దశాబ్దాలుగా కొనసాగి సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ వంటి పదవులు అనుభవించిన అరిగే రమేష్ కుమార్.. ఇప్పుడు అదే పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని కొల్చారం మండల కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఆంజనేయులు గౌడ్‌ను బ్రోకర్‌గా సంబోధించడం తీవ్రంగా ఖండించారు.శుక్రవారం పోతంశెట్టిపల్లి హనుమమ్మ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని



కన్నతల్లిగా భావించి పనిచేసిన నాయకులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రమేష్‌కు తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే సర్పంచ్ నుంచి ఎంపీపీ, జడ్పీటీసీ వరకు పదవులు పొందిన విషయాన్ని మర్చిపోవద్దని సూచించారు.

"30 ఏళ్లలో రంగంపేటకు ఏం అభివృద్ధి చేశావో ప్రజలకు చెప్పు" అంటూ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. యువ నాయకులను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ పార్టీపై, జిల్లా నాయకులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రంగంపేటకు వచ్చిన సభకు సంబంధించిన స్థలంపై కూడా రమేష్ వివరణ ఇవ్వాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ప్రజల ముందు క్షమాపణ చెప్పాలని సవాల్ చేశారు.ప్రస్తుతం బీఆర్ఎస్‌లో చేరి కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేయడం వెనుక కారణమేంటని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. రమేష్ ఆస్తులకు సంబంధించిన వివరాలను త్వరలో జిల్లా కలెక్టర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఆధారాలు లేకుండా కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అప్పాజీపల్లి సర్పంచ్ వెంకట్ గౌడ్, చిన్నఘనపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, రంగంపేట మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, అంసాన్‌పల్లి మాజీ సర్పంచ్ మన్నే శ్రీనివాస్, చిన్నఘనపూర్ సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, వరిగుంతం మాజీ ఎంపీటీసీ తుడుం రామకిష్టయ్య, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గొండ కృష్ణ, సంగయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఆగం గౌడ్, కొమ్ముల రవీందర్ గౌడ్, ఏర్పుల రమేష్, నర్సింలు, కొప్పుల యేసు రాజు, బండి మల్లేశం, శ్రావణ్, చిలుక ప్రభాకర్ పాల్గొన్నారు.

## డిఎండ హెచ్ ఓ కార్యాలయ సిబ్బంది మీద వచ్చిన అవినీతి ఆరోపణల పై సమగ్ర విచారణ జరపాలి.. బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 21:**



సిద్దిపేట జిల్లా డిఎండ హెచ్ ఓ కార్యాలయ సిబ్బంది మీద వచ్చిన అవినీతి ఆరోపణల పై సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ తలారి ప్రవీణ్ డిమాండ్.ఈ సందర్భంగా పారా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ తలారి ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలో వైద్యరంగం లో వస్తున్నఅవినీతి ఆరోపణలకు డి ఎం హెచ్ ఓ కార్యాలయం కేంద్ర బిందువు గ మారిందన్నారు. దీనితో జిల్లాలో వున్నా పేద మధ్యతరగతి ప్రజలతో పాటు ఉద్యోగులు కూడ ఇబ్బంది పడుతున్నారు. ఈరోజు ప్రైవేట్ సంస్థలు ఇష్టాను సారంగా వ్యవహరించడానికి కార్యాలయ సిబ్బంది యొక్క పని తీరే కారణం అనే అనుమానాలు కూడ తలెతుతున్నాయి. కావున ఇలాంటి పరిస్థితి పోయి వ్యవస్థ లో మార్పు రావాలంటే, పేద మధ్యతరగతి ప్రజానీకానికి న్యాయం జరగాలంటే అధికారుల పనితీరు మారకుండా వారిలో నిజాయితీ పెరగకుండా సాధ్యం అయ్యే పని కాదని కాబట్టి కార్యాలయ అధికారులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి భాద్యులపై చట్టపరమైన లేదా శాఖపరమైన చర్యలు తీజుకోవాలని డిమాండ్ చేశారు.

## విరాహత్ అలీని పరామర్శించిన అరుణోదయ విమలక్క...



**మెదక్, ఆగస్టు 21(అక్షర కలం)**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే)అధ్యక్షులు ఖాజా విరహత్ అలీ తల్లి బాషారత్ ఉన్నిసా బేగం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క గురువారం గజ్వేల్ పట్టణంలోని విరాహత్ అలీ ఇంటికి చేరుకొని ఆయనతో పాటు కుటుంబ సభ్యులు విరాసత్, విజార్వత్ లను పరామర్శించారు. బాషారత్ ఉన్నిసా బేగం మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

### సిద్దిపేట డిపో టీఎంయూ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్షుడిగా కేఎం రెడ్డి, కార్యదర్శిగా జీ.బాలయ్య ల ఎన్నిక**

**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 21:**

సిద్దిపేట బస్ డిపో లో టీఎంయూ సంఘం నూతన కార్యవర్గం ను ఏర్పాటు శుక్రవారం ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడిగా కేఎం రెడ్డి, కార్యదర్శిగా జీ. బాలయ్య లు ఎన్నికవ్వగా, నూతన కమిటీ సభ్యులు డిపో మేనేజర్ శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన కు విన్నవించారు. ఈ సందర్భంగా డిఎం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ.రవీందర్ గౌడ్,ఎన్ మల్లేశం, ఎన్.పి రాములు, బి బాలకిషన్ నాయకం సతీష్, పి.ఎం.రెడ్డి అశోక్ యాదవ్ , రంగయ్య, అక్బర్, శ్రీకాంత్, కేశవ్ చారి మహిళా కమిటీ సభ్యులు హేమలత, పద్మ, అనురాధ, శిల్ప తదితరులు పాల్గొన్నారు.



## మన పోలీస్ - మన ఊరు కార్యక్రమంలో భాగంగా వెల్కటూరు గ్రామాన్ని సందర్శించిన సిపి పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్

**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 21:**

ప్రజలకు, పోలీసులకు మధ్య దూరాన్ని తగ్గించి, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా సిద్దిపేట పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన పోలీస్ – మన ఊరు




కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ శుక్రవారం సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్కటూరు గ్రామాన్ని సందర్శించారు.గ్రామంలోకి ప్రవేశించిన వెంటనే సీపీ రష్మి పెరుమాళ్ సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజల భాగస్వామ్యం, సహకారంతో ఏర్పాటు చేసిన 24 సీసీటీవీ కెమెరాలను సీపీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండటానికి, వారిని క్రీడల వైపు ప్రోత్సహిస్తూ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో పోలీస్ జం విలేజ్ యూత్ మధ్య ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను టాస్ వేసి సీపీ ప్రారంభించారు. ఎం పి హ్ ఏ పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి సీపీ 100 మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని స్వయంగా ఒక మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ, గ్లోబల్ వార్మింగ్ నివారణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎం పి పి స్ పాఠశాలలో వర్షపు నీటి నిల్వ ఏర్పాటును ప్రారంభించారు. ఆదిత్య ఐ హాస్పిటల్, ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్, అగర్వాల్ ఐ హాస్పిటల్ ల సంయుక్త సహకారంతో గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సీపీ గారు ప్రారంభించారు.అనంతరం సురభి మెడికల్ కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలపై సృజనాత్మక నృత్య ప్రదర్శన ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955




# సర్--2026లో ప్రతి అర్హత గల ఓటరు పేరు తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యం... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు వెంటనే నోటీసులు జారీ చేయాలి**

**ఓటర్లకు 11 రకాల ధృవపత్రాలపై అవగాహన కల్పించి అవసరమైన ఆధారాలు సేకరించాలి**

**సర్ పై క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహనతో అధికారులు, సిబ్బంది పనిచేయాలి**



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

సర్--2026 ప్రక్రియలో ప్రతి అర్హత గల ఓటరు పేరును తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయముతో పనిచేయాలని కలెక్టర్ దివాకర టీఎస్ ఉన్నారుప్రస్తుతం రెండు ప్రధాన అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మొదటిది అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేయడం, రెండవది వచ్చే రెండు నెలల్లో క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరించడం అని తెలిపారు.ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయం స్పష్టంగా పేర్కొనాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసు అందజేసిన ప్రతి విషయాన్ని బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండాలని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారుఈ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్‌డీసీ సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారీ, ఏఈఆర్‌ఓలు, మునిసిపల్ కమిషనర్లు, బిఎల్ఓ సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ శివ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా అంగన్వాడి అక్షరాభ్యాస కార్యక్రమం.



అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-

ఇల్లందు పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ ఆధ్వర్యంలో స్థానిక సూపర్ బజార్ ఏరియా అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, వారికి దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారుల జీవితంలో విద్యాభ్యాసానికి తొలి అడుగు అంగన్వాడి కేంద్రాల నుంచే ప్రారంభమవుతుందని, చిన్న వయసులోనే విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, క్రమశిక్షణ వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ప్రతి చిన్నారికి మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తల్లిదండ్రులు, అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అజ్మీర సక్కుబాయి, ఆశా వర్కర్ చెడుపాక కరుణ, స్థానిక కాంగ్రెస్ నాయకురాలు కొల్లపురి ఝాన్సీ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# యువతను విస్మరిస్తే పతనం తప్పదు

**దిమాగి నక్సల్స్ ప్రకటన అసహనానికి నిదర్శనం**

**అధ్యయనం పోరాటం అలవర్చుకోవాలి**

**యువజన సమాఖ్య జిల్లా మహాసభలో కూనంనేని.**

**పోరాటాల కాణాచి యువజన సమాఖ్య: ధర్మేంద్ర, వల్లీ.**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం పాలకులు యువతను విస్మరిస్తే పతనం తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఉపాధి ఉద్యోగ రంగాలు పొట్టి పోతున్నాయని తద్వారా దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని ఉపాధి లేక యువశక్తి నిర్వీర్యం అవుతుందని ఆయన తెలిపారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఖమ్మం జిల్లా 25వ మహాసభలు శుక్రవారం చింతకాని మండలం కొదుమూరు గ్రామంలో పగడాల భరత్ ప్రాంగణంలో జరిగింది. మహాసభకు ముందు గ్రామంలో వందలాది మంది యువకులు భారీ ప్రదర్శన నిర్వహించారు మహాసభ ప్రారంభ సూచికగా ఏఐవైఎఫ్ పతాకాన్ని కొండపర్తి గోవిందరావు అమరవీరుల స్థూపాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. మహమ్మద్ గౌస్ పాషా అబ్బూరి మహేష్ దండి శ్రీజ మామిడి కిరణ్ యమునా అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ యువజన సమాఖ్య కార్యకర్తలు సామాజిక కర్తవ్యాన్ని నెరవేర్చే క్రమంలో ముందు వరుసలో నిలబడాలని సూచించారు దేశ జనాభాలో సగం కలిగిన యువత హక్కుల కోసం పోరాడాలని పోరాడకుండా ఏ హక్కులు సాధించబడలేదన్నారు. సమాజాన్ని మార్చగలిగే శక్తి యువతరానికి ఉందని అందుకే చైతన్యవంతులైన ఈ తరాన్ని







చూసి మోడీ భయపడుతున్నాడని సాంబశివరావు తెలిపారు మోడీ విధానాల కారణంగా యువత తీవ్ర అసహనానికి గురైందని అసహనం నుంచి ఆవేశం వచ్చిందని దీంతో మోడీ తలవంచక తప్పలేదని ఆయన తెలిపారు. యువతరం ముఖ్యంగా జెన్ జి వీధుల్లోకి పోరాట మార్గం ఎంచుకోవటంతో మోడీ అహంకారం పై తొలివేటు పడిందన్నారు అందుకే స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా,"' దిమాగి నక్సల్స్ " అన్న పదాన్ని తెరపైకి తెచ్చి ప్రశ్నించే వారిని దిమాగి నక్సల్స్ గా ముద్ర వేసి నిర్బంధించే ప్రయత్నం చేస్తుందని కూనంనేని తెలిపారు మావోయిస్టులను లేదా కమ్యూనిస్టులను భౌతికంగా హతమార్చిన భావజాలాన్ని మాత్రం అంతమందించడం ఎవరి తరం కాదన్నారు భావజాలాన్ని తుద ముట్టించేందుకు దిమాగి నక్సల్స్ పేరుతో నిర్బంధాలు హతమార్చడం లాంటి చర్యలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ఉన్న ఉద్యోగాలను ఊడగోడుతున్నారని మోడీ కేవలం అంబానీ అదానీ కోసం ప్రధానిగా పనిచేస్తున్నారని కూనంనేని ఆరోపించారు ప్రపంచవ్యాప్తంగా వామపక్ష భావజాలం పెరుగుతుందని పెట్టుబడిదారీ దేశం అమెరికాలో ట్రంప్ కు వ్యతిరేకంగా సోషలిస్టులు వరుస విజయాలు సాధిస్తున్నారని న్యూయార్క్ మేయర్ ను సోషలిస్టు భావజాలం ఉన్న వ్యక్తి గెలుచుకున్నారన్నారు సమాజచోదక శక్తి యువతేనని మారిన మారుతున్న పరిణామాలు నిరంతరం అధ్యయనం చేస్తూ పోరాట తత్వాన్ని అలవర్చుకోవాలి యువత సైతాంతిక నైతిక శారీరక బలాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. పోరాటాల కాణాచి ఏఐవైఎఫ్ వలీ– ధర్మేంద్ర భారతదేశ యువజనోద్యమాలకు దిక్సూచి ఏఐవైఎఫ్ అని పోరాటాల కాణాచిగా పేరుగాంచిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలివుల్లా ఖాద్రి, కల్లూరి ధర్మేంద్ర తెలిపారు యువజన సమాఖ్య మహాసభలో వారు మాట్లాడుతూ పాలకులు యువతకు సంబంధించిన ఏ పథకాలను అమలు చేయడం లేదని ఆరోపించారు యువతకు ఉపాధి ఉద్యోగాల కోసం ఏఐవైఎఫ్ పోరాడుతుందని వారు తెలిపారు ఉద్యోగ ఉపాధి కల్పనకు సంబంధించి పాలకులు కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధన కోసం పోరాడుతామని వలి ధర్మేంద్ర తెలిపారు ఈ మహాసభల్లో సిపిఐ జాతీయ సమితి సభ్యుల భాగం హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి , కొండపర్తి గోవిందరావు నానబాల రామకృష్ణ తదితరులు ప్రసంగించగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, షేక్ జానీ మియా ఏపూరిలతాదేవి బిజె క్లెమెంట్ పలువురు జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లికార్జునరావు కూచిపూడి రవి ఆహ్వాన సంఘం అధ్యక్షులు కొల్లి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి దూసరి గోపాలరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామకృష్ణ లక్ష్మణ్, రమేష్, కొల్లి రవి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఫోరం చైర్ పర్సన్ కు సిపిఎం శ్రేణులు వినతి పత్రం అందజేత.



అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-

ఇల్లందు మండల విద్యుత్ సమస్యలపై సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఇల్లందు,గుండాల, అల్లపల్లి విద్యుత్ వినియోగదారుల సదస్సులో ఫోరం చైర్మన్ నాగప్రసాద్ కు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. స్థానిక ఇల్లందు కరెంట్ ఆఫీసు ఈ ఆర్ ఓ కార్యాలయం లో విద్యుత్ వినియోగదారుల సేవా సదస్సు విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన సదస్సు లో సిపిఎం పార్టీ జిల్లా నేత అబ్దుల్ నబీ సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్,మన్యం మోహన్ రావు లు పాల్గొని మాట్లాడుతూ సీఎస్పీ బస్తీ గ్రామ పంచాయతీ లోని దేవులపల్లి యాకయ్య నగర్ లో గత 8 ఏళ్లుగా గుడిసెలు వేసుకుని అంధకారం లో నివసిస్తున్న పేద ప్రజలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, 21 పిట్ తిలక్ నగర్ గ్రామపంచాయతీ లో విద్యుత్ ప్రమాదం లో చనిపోయిన బాలుడికి నష్ట పరిహారం చెల్లించాలని, లాల్ మహ్మద్ నగర్ లో సింగిల్ వైర్ కరెంటు ను తొలిగించి త్రీ ఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలని,ట్రాన్సఫర్ మార్చి పెద్ద ట్రాన్స్ ఫార్మర్ అమర్చాలని , రోడ్డు అవతల ప్రజలకు ఇచ్చే కరెంట్ కు ఎత్తు స్థంబాలు ఏర్పాటు చేయాలని, దూరం లో ఉన్న ఇళ్లకు కొత్త స్థంబాలు ఏర్పాటు చేయాలని తదితర అంశాలపై అధికారుల దృష్టి కి తీసుకెళ్లగా విద్యుత్ సంస్థ కొత్తగూడెం ఎస్ సి అధికారి స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సీపీఎం పార్టీ శ్రేణులు గడ్డం వెంకన్న,వైకుంఠం, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలకు జిల్లా స్థాయి ఎంపికలు

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

గద్వాల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2026--27 సంవత్సరానికి నిర్వహించనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ (ూ×జూ) క్రీడా పోటీలకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి తోటకూర రామలింగేశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు సెప్టెంబర్ 3న గద్వాల్ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ఎంపికల్లో అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్, చెస్, క్యారమ్స్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, లాన్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్, యోగా, ఖో–ఖో తదితర క్రీడా విభాగాల్లో ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అర్హత కలిగి ఉంటే ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన ఉద్యోగులు ఆగస్టు 31వ తేదీలోగా తమ జుఎజూశ్రీశీఎవవ ×ణ, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతితో జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయంలో తమ వివరాలను సమర్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను తదుపరి రాష్ట్రస్థాయి ఎంపికలకు పంపనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి తెలిపారు.
జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉద్యోగులకు ఈ విషయాన్ని తెలియజేసి, జిల్లా స్థాయి ఎంపికల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు.
ప్రభుత్వ ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తి, ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందించడంతో పాటు, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఈ ఎంపికలు దోహదపడతాయని తోటకూర రామలింగేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.

## మూడు నెలల్లో రైల్వే స్టేషన్ పనులు పూర్తి కాకపోతే ముట్టడి - నున్నా నాగేశ్వరరావు

**రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పై నిర్లక్ష్యం గా వున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి అని స్టేషన్ మేనేజర్ కు వినతిపత్రం...**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :



సంవత్సరాల తరబడి ఖమ్మం రైల్వే స్టేషన్ పనులు చాలా నత్తనడక సాగుతున్నాయి అని, ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్న సదరు కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి అని జూవీ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం జూవీ సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. రైల్వే స్టేషన్ అంతా బృందం కలియతిరిగి అధ్వానంగా నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి పనులు చాలా నత్తనడక గా ఆధునీకరణ పనులు నడుస్తుంటే ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు. మూడు ప్లాట్ ఫాం లపై అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు వుంది ఆరోపించారు. 34 కోట్లతో అభివృద్ధి పనులు అంతా చాలా నెమ్మదిగా నడవటం తో రోజు వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు అని విమర్శించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు వెంటనే పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. మంచి నీటి సౌకర్యం లేదు అని, ఎస్కలేటర్లు , లిఫ్ట్ పనులు పూర్తి స్థాయిలో కూడా చేయలేదు అని ఆరోపించారు. ూజ వెయిటింగ్ హాల్ పనులు పెండింగ్ లో వున్నాయి అని విమర్శించారు. రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద ముఖ్యమైన ఆఫీస్ కార్యాలయం, టికెట్ కౌంటర్ హాల్, అధికారుల ప్రధానమైన ఆఫీస్ లు ఇలా అన్ని పనులు నత్తనడకన నడుస్తున్నాయి అని విమర్శించారు. రాబోయే మూడు నెలల్లో రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తి కాకపోతే రైల్వే స్టేషన్ ను ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసురావు, మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, నాబిూ హీూ జబ్బార్, దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనివాసురావు, ూఖ నాగుల మీరా, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.



## సేవాభావంతో ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలం. ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల్ టౌన్ అక్షరకలం

సేవాభావంతో ప్రజల విశ్వాసాన్ని పొందడమే సమర్థవంతమైన పోలీసింగ్‌కు అసలైన బలమని జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం మానోపాడ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ నీ సీఐ శంకర్, ఎస్సై స్వాతి పూలబొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం సిబ్బంది యూనిఫాం టర్న్‌అవుట్, కిట్ ఆర్టికల్స్, స్టేషన్ రికార్డులు, పరిసరాల పరిశుభ్రతతో పాటు కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని, అధిక నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి పగలు, రాత్రి బీట్‌ల ద్వారా నిఘాను కట్టుదిట్టం చేయాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఫిర్యాదిదారులతో మర్యాదగా వ్యవహరించాలని రిసెప్షన్ సిబ్బందికి ఆదేశించారు. అధికారులు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి గ్రామ పెద్దలు, యువతతో సత్సంబంధాలు కొనసాగించాలని తెలిపారు. నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణపై పాఠశాలలు, కళాశాలల్లో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. డయల్ 100, 112 అత్యవసర కాల్స్‌కు బ్లూ కోల్ట్స్ సిబ్బంది త్వరితగతిన స్పందించాలని ఆదేశించారు. అనంతరం సిబ్బందితో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించిన జిల్లా ఎస్పీ, పోలీసు ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదని, ప్రజల పట్ల బాధ్యత, సేవాభావం, చట్ట పరిరక్షణతో కూడిన పవిత్రమైన సేవ అని అన్నారు. ప్రతి సిబ్బంది నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విధి లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావచ్చని భరోసా ఇచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ, డీఎస్పీ మొక్కలు నాటారు.






# తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## రూ.220 కోట్లతో అదనంగా 18 మిలియన్ లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం

## ఇప్పటికే 8 ఓహెచ్ఎస్ఆర్‌లకు శంకుస్థాపన.. మరో మూడు ట్యాంకులకు శ్రీకారం

## త్వరలో రూ.600 కోట్లతో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ పనులు

## --- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్. ఆగస్టు 21 అక్షర కలం :**

నగర ప్రజల ప్రస్తుత, భవిష్యత్తు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రూ.220 కోట్ల వ్యయంతో నగరానికి అదనంగా 18 మిలియన్ లీటర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. నగరంలో ప్రస్తుతం 20 మిలియన్ లీటర్ల నిల్వ సామర్థ్యం ఉన్నప్పటికీ, పెరుగుతున్న జనాభా, అవసరాలకు అనుగుణంగా అది సరిపోవడం లేదన్నారు.

పైప్‌లైన్ లీకేజీలు, పంపింగ్ సామర్థ్యం తగ్గడం, సరఫరాలో అంతరాయాలు వంటి కారణాలతో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అదనపు రిజర్వాయర్లు, ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల్లో ట్యాంకుల నిర్మాణానికి సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించుకుంటూ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు.

**మూడు ప్రాంతాల్లో మరో మూడు ట్యాంకులు**

ఇప్పటికే నగరంలో ఎనిమిది ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లకు శంకుస్థాపన చేసినట్లు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శు





క్రవారం మౌలాలిగుట్టలో 500 కిలోలీటర్ల సామర్థ్యంతో రూ.328.72 లక్షల వ్యయంతో, మెట్టుగడ్డలో 1,200 కిలోలీటర్ల సామర్థ్యంతో రూ.261.02 లక్షల వ్యయంతో, టీచర్స్ కాలనీలో 2,000 కిలోలీటర్ల సామర్థ్యంతో రూ.391.46 లక్షల వ్యయంతో మరో మూడు ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు.

మిగిలిన ట్యాంకుల నిర్మాణ పనులను కూడా త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. అన్ని ట్యాంకులు పూర్తయితే నగరంలో నీటి నిల్వ సామర్థ్యానికి సంబంధించిన సమస్య పూర్తిగా తొలగిపోతుందని అన్నారు. పంపింగ్‌లో ఒకరోజు ఆలస్యం జరిగినా ముందుగానే నీటిని నిల్వ చేసుకుని ప్రజలకు నిరంతరాయంగా సరఫరా చేసే అవకాశం ఏర్పడుతుందని వివరించారు.

**రూ.600 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ**

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మారిన నేపథ్యంలో నగర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా రూ.600 కోట్లతో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థకు నిధులు మంజూరు చేయించుకున్నామని వెల్లడించారు.

రాబోయే వారం, పది రోజుల్లో ఒక్కో కాలనీ, ఒక్కో డివిజన్‌లో దశలవారీగా పనులకు శంకుస్థాపనలు ప్రారంభిస్తామని చెప్పారు. రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో నగరమంతటా భూగర్భ మురుగునీటి వ్యవస్థను పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.

మురుగునీటి పనుల సందర్భంగా రహదారుల తవ్వకాలు, కొన్ని మార్గాలను తాత్కాలికంగా మూసివేయడం వంటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, అభివృద్ధి పనులకు నగర ప్రజలు సహకరించాలని కోరారు. మహబూబ్‌నగర్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేవలం భూగర్భ మురుగునీటి వ్యవస్థ కోసం రూ.600 కోట్ల నిధులను తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి సహకారం అందించారని తెలిపారు.

తాగునీరు, మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతోపాటు మహబూబ్‌నగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు పెద్దగొల్ల నర్సింహులు, తాహెర్, వాణిశ్రీ ప్రశాంత్, రమేష్‌రెడ్డి, విట్టల్‌రెడ్డి, ఫక్రు, షబ్బీర్ అహ్మద్, సల్మాన్, తిరుమల వెంకటేష్, మేగ్యా నాయక్, అవేజ్, నాయకులు మైత్రి యాదయ్య, రమేష్ యాదవ్, వాల్దాస్ ప్రతాప్‌గౌడ్, వర్ధ రవి, అశ్వాక్, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావేత్త రూపా రెడ్డి మృతిపై ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆవేదన



**మహబూబ్‌నగర్, ఆగస్టు 21. అక్షర కలం :**

విద్యార్థుల చేతిలో ఓ విద్యావేత్త ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని రూపా రెడ్డి స్వగృహానికి అసోసియేషన్ ప్రతినిధులు వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, గౌరవాధ్యక్షుడు రామచందర్‌జీ, పట్టణ ఉపాధ్యక్షుడు అంబాజీ తదితరులు రూపా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కొద్దిసేపు మౌనం పాటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

ఎన్. ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన రూపా రెడ్డి గొప్ప విద్యావేత్త అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన గురువే విద్యార్థుల చేతిలో ప్రాణాలు కోల్పోవడం సమాజాన్ని కలచివేసే ఘటన అని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనకు బాధ్యులైన విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రుల బాధ్యతపైనా ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య పరస్పర గౌరవం, క్రమశిక్షణ పెంపొందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# ధన్వాడ గ్రామ కంఠం భూములను సర్వే చేయాలి.....

**- నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్......**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఆగస్టు,21)**



నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ గ్రామ కంత భూములపై వెంటనే రెవిన్యూ సర్వే అధికారుల ద్వారా సర్వే చేయించాలని నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధన్వాడ గ్రామంలోని గ్రామకంఠం భూములు సర్వే నంబర్లు 283, 39, 41, 683, 599, 600 ,131, సర్వే నంబర్లో ఉన్న గ్రామ కంట భూములలో పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలన్నారు. ఇట్టి భూమిని కబ్జాదారులపై పూర్తిస్థాయిలో విచారణ కూడా చేపట్టాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలను అందజేయాలని ఆయన కోరారు. ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనే వ్యక్తి ఎవరి అనుమతులు లేకుండా ఇష్టం రాజ్యాంగ గ్రామ కంట భూములను వారి వారి పేర్ల మీద నమోదు చేసినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయన్నారు. వీటికి సంబంధించిన పూర్తి ఆధారాలు మా పార్టీ ఆధీనంలో ఉన్నాయని ఆయన వివరించారు. ధన్వాడ గ్రామ కార్యదర్శి పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వెంటనే ధన్వాడ మండల కేంద్రం నుండి సస్పెండ్ చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు. ధన్వాడ గ్రామపంచాయతీ కార్యదర్శి పై వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయని యెడల ధన్వాడ మండలం ఎంపీడీవో కార్యాలయం తో పాటు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు అదేవిధంగా నారాయణపేట జిల్లా కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ధన్వాడ గ్రామపంచాయతీ కార్యదర్శి పై హెచ్ఆర్సి కూడా ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో బి ఎస్పి పేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు ,మొగులయ్య, జి. రాజులయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి పూజలు:

**(అక్షర కలం, నారాయణపేట, ఆగస్టు,21)**

నారాయణపేట జిల్లా మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి రైచూర్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండలం మంత్రోని పల్లి బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింలు, ఆయన మిత్రబృందం కూడా హాజరయ్యారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజలో పాల్గొన్న నాయకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో భక్తులతో కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడారు. స్థానికంగా జరిగిన ఈ కార్యక్రమం భక్తి భావంతో, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. మాజీ ఎమ్మెల్యే, గ్రామ సమస్యల గురించి చర్చించారు. వారి రాకతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది.



# స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేసిన సర్పంచ్ పి. వినోద్ కుమార్.



**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

ఈరోజు ఎల్కూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ నందు జిపిఓ పరుశరామ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిజిటల్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టడం జరిగింది. అందులో భాగంగా మన గ్రామంలోని ప్రజలకు పంపిణి చేయడం జరిగింది. కావున గ్రామ ప్రజలు అందరు గ్రామ పంచాయతీ దగ్గరకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు లు తీసుకొని వచ్చి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకొని వెళ్ళగలరు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిపిఓ పరుశరామ్,వార్డు నంబర్స్ నరేందర్ రెడ్డి, సోమసుందర్ ,రేషన్ డీలర్లు,గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రూపా రెడ్డి హత్యకు నిరసనగా గద్వాలలో ప్రైవేట్ స్కూళ్ల బంద్

**గద్వాల్ టౌన్ అక్షర కలం:**

పాత బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ట్రస్మా డిమాండ్‌నల్గొండ జిల్లాలోని కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపా రెడ్డి హత్యకు గురైన ఘటనను నిరసిస్తూ జోగుళాంబ గద్వాల జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు శుక్రవారం బంద్ పాటించాయి. రాష్ట్ర ట్రస్మా కమిటీ పిలుపు మేరకు జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించి రూపా రెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బాబు నాయుడు, గౌరవాధ్యక్షుడు బీచుపల్లి, ప్రధాన కార్యదర్శి మోహిన్ బాషా, రాష్ట్ర కమిటీ సభ్యుడు త్యాగరాజు మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ క్రమశిక్షణతో నడిపించే ప్రిన్సిపల్ రూపా రెడ్డిపై ఆమె వద్ద చదువుతున్న ఇద్దరు పదో తరగతి విద్యార్థులు హత్యకు పాల్పడిన ఘటన అత్యంత బాధాకరమని, తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గురువును గౌరవించాల్సిన విద్యార్థులు ఇలాంటి తీవ్రమైన నేర ఆరోపణల్లో చిక్కుకోవడం యావత్ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్‌కే భద్రత లేకుండా పోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.



ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూపా రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని, కేసులో నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రూపా రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా కుటుంబాలు, పాఠశాలలు, సమాజం సమష్టిగా విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఎర్వ జనార్ధన్,జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లా ఐడీఓసీ ఆవరణలో 'ఛలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ

**ఆగస్టు 23న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టూజుూజుఖ) ఆధ్వర్యంలో ఆగస్టు 23న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' భారీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (జుూ) రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్



విధానాన్ని (ూూ) పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించిన నేపథ్యంలో, తెలంగాణలో కూడా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జుూ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. జుూ విధానం కారణంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఆర్థిక, భవిష్యత్ భద్రతకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని నాయకులు కోరారు. ఉద్యోగుల పెన్షన్ హక్కు, భవిష్యత్ ఆర్థిక భద్రత కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఐక్యంగా తమ వాణిని వినిపించేందుకు ఈ భారీ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 23న ఉదయం 10 గంటల నుంచి గద్వాల్ జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లేందుకు బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లా నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైకోర్టు అనుమతితో నిర్వహించనున్న ఈ భారీ బహిరంగ సభలో జుూ విధానం వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగుల భవిష్యత్ భద్రత, పెన్షన్ హక్కులకు సంబంధించిన అంశాలపై ఐక్యంగా తమ వాణిని వినిపించనున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మంజుల, లక్ష్మి, ు+జు-జీూజ చైర్మన్ నాగార్జున గౌడ్, ూయూ వెంకట్ రెడ్డి, సెక్టోరియల్ ఆఫీసర్ ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే జుూ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు బుచ్చన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లస్వామి, పాల్వాయి లక్ష్మీనారాయణ, ×ఱుూజ ఇన్‌చార్జ్ పరుశరామ్, జిల్లా కార్యదర్శులు కిరణ్ కుమార్, మురళి, కొండాపురం ప్రతాప్, సురేష్, భరత్ కుమార్, షఫీ, నల్లన్న, షీభా, నరేష్ తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు కూడా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, ఆగస్టు 23న నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమానికి తమ మద్దతు ప్రకటించారు.

# సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి వాక్-ఇన్ ఇంటర్వ్యూ

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 09 సీనియర్ రెసిడెంట్ పోస్టులను గౌరవ వేతనం పద్ధతిలో భర్తీ చేయడానికి అర్హత కలిగిన వైద్య అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు 25-08-2026 ఉదయం 11:00 గంటలకు గద్వాలలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించే వాక్-ఇన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. ఈ పోస్టుల్లో ఫోరెన్సిక్ మెడిసిన్ -- 1, కమ్యూనిటీ మెడిసిన్ -- 1, జనరల్ మెడిసిన్ -- 2, డీవీఎల్ -- 1, పీడియాట్రిక్స్ -- 1, ఆర్థోపెడిక్స్ -- 1, అనస్థీషియా -- 2 చొప్పున మొత్తం 09 సీనియర్ రెసిడెంట్ పోస్టులు ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత తేదీ, సమయానికి అవసరమైన ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. దరఖాస్తు పత్రం, విద్యార్హతలు, ఎంపిక విధానం, నిబంధనలు మరియు ఇతర పూర్తి వివరాలను జోగులాంబ గద్వాల జిల్లా అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలి

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:**

వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా మేనేజర్లతో వానాకాలం 2026-27కు సంబంధించి ధాన్యం సేకరణ, నిల్వలు, సిఎంఆర్ బియ్యం సరఫరా తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు జిల్లాలో అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి, వాటిని అన్ని విధాలుగా సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో ముందస్తు సమావేశాలు నిర్వహించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమ వద్ద ఉన్న సిఎంఆర్ బియ్యాన్ని త్వరితగతిన ప్రభుత్వానికి అందజేయాలని, నిర్దేశిత గడువులోగా సిఎంఆర్ బియ్యం అందజేయని మిల్లర్లపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సిఎంఆర్ బియ్యం బకాయిలను చెల్లించకుండా డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం కఠినంగా చర్యలు చేపట్టాలని, బకాయిల వసూళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యాసంగి 2022-23కు సంబంధించిన వేలం ధాన్యం బకాయిలను నిర్ణీత గడువులోగా పూర్తిగా చెల్లించాలని, గడువులోగా బకాయిలు చెల్లించని సంబంధిత వ్యక్తులు, మిల్లర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలోని ఎఫ్సి షాపులలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యాన్ని నిబంధనల ప్రకారం వేలం వేయడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని తెలిపారు. వానాకాలం ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేస్తూ, ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## క్రీడారంగంలో సత్తా చాటిన బేతిగల్ యువకుడు..



**వీణవంక, ఆగస్టు 21 ( అక్షర కలం ):**

వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన శ్రీరాం సాయికుమార్ అరుదైన ఘనత సాధించాడు. బెంగళూరులోని ప్రతిష్టాత్మక ఎన్ఎస్ఎన్ఐఎస్ నిర్వహించిన ఆరు వారాల ఖో-ఖో స్పెషలిస్ట్ కోర్సులో అయన రెండవ స్థానంలో నిలిచాడు. దేశవ్యాప్తంగా జరిగిన ఎంపికల్లో సాయికుమార్ రెండవ స్థానంలో ఎంపిక కావడంతో గ్రామస్థులు హర్ష వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ సంస్థకు ఎంపికైన ఆయనను వారు అభినందించారు.

## భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:**

జిల్లాలోని ఎంపిక చేయబడిన గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండలం పారుపల్లి, ఆయేపెల్లి గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని మండల తహశీల్దార్ రాఘవేంద్ర తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, రీ-సర్వే పనుల పురోగతి క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా కొనసాగుతుందని, రీ-సర్వే ప్రక్రియకు రైతులు పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు. రీ-సర్వే పనులను నిర్దేశిత విధానాల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూకపల్లి 2బీహెచ్‌కే కాలనీలో లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### రోడ్లు, సెల్ టవర్, నీటి వసతులు, పాఠశాల, ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీ

### లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశం చేసిన మంత్రి పొంగులేటి



**జగిత్యాల, ఆగస్టు 21 (అక్షర కలం)**

నూకపల్లి 2బీహెచ్‌కే గృహ సముదాయంలో నివసిస్తున్న లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం నూకపల్లి 2బీహెచ్‌కే గృహ సముదాయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల, ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సి.సి.ఎల్.ఏ. కమిషనర్ లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ స్పెషల్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ ఎం.డి. గౌతమ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌లతో కలిసి మంత్రి పరిశీలించారు. మిషన్ భగీరథ ట్యాంక్ పైకి వెళ్లి అక్కడి నుంచి నూకపల్లి గృహ సముదాయాన్ని పరిశీలించిన అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి కాలనీలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల పనులు పూర్తి, నూకపల్లి 2బీహెచ్‌కే కాలనీలో ఇళ్లతో పాటు అవసరమైన మౌలిక వసతుల పనులను కూడా చేపట్టినట్లు మంత్రి తెలిపారు. 160 ఇళ్ల ప్రాంతంలో సెప్టిక్ ట్యాంకులు, వాటర్ డ్రెయిన్, సీవరేజ్ లైన్ల నిర్మాణానికి రూ.52.57 లక్షలు మంజూరు చేసి రూ.51.09 లక్షలు వ్యయం చేశారని తెలిపారు. 360 ఇళ్ల ప్రాంతంలో ఇదే తరహా పనులకు రూ.99.25 లక్షలు మంజూరు చేసి రూ.88.48 లక్షలు వ్యయం చేసినట్లు వివరించారు. 4,000 ఇళ్ల ఫేజ్-2 ప్రాంతంలో సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్లు, ఇన్‌స్పెక్షన్ చాంబర్లు, వాటర్ డ్రెయిన్లు, మెయిన్ డ్రెయిన్, అంతర్గత డ్రెయిన్ల నిర్మాణానికి రూ.11.30 కోట్ల మేర నిధులు మంజూరు కాగా, రూ.10.81 కోట్ల మేర వ్యయం చేసినట్లు తెలిపారు. 4,000 ఇళ్ల ప్రాంతంలో విద్యుత్ లైన్లు, ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డుల ఏర్పాటుకు రూ.6.05 కోట్లు మంజూరు చేసి రూ.5.01 కోట్లు వ్యయం చేసినట్లు తెలిపారు. 4,000 ఇళ్ల ప్రాంతంలో సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్లు, సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల పనులకు రూ.5 కోట్లు మంజూరు చేసి రూ.4 కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు. 4,520 ఇళ్లకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా పనులు పూర్తి చేసినట్లులి మంత్రి తెలిపారు. కాలనీలో ఇప్పటికే పలు మౌలిక వసతుల పనులు పూర్తయ్యాయని, మిగిలిన అవసరాలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి నూకపల్లి 2బీహెచ్‌కే కాలనీలో లబ్ధిదారులతో మంత్రి నేరుగా మాట్లాడారు. కాలనీలో రోడ్లు, సెల్ టవర్, తాగునీటి వసతులు, పాఠశాల, ఆసుపత్రి వంటి సౌకర్యాలు కల్పించాలని లబ్ధిదారులు మంత్రిని కోరారు. లబ్ధిదారులు తెలిపిన సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. రోడ్లు, సెల్ టవర్, నీటి వసతులు, పాఠశాల, ఆసుపత్రి వంటి అవసరమైన మౌలిక సదుపాయాలను మూడు నెలల్లోగా అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామనిలి హామీ ఇచ్చారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రంలో వసతులపై ఆరా తీశారు అనంతరం నూకపల్లి 2బీహెచ్‌కే కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. కేంద్రంలో ఉన్న చిన్నారుల కు అక్షరాభ్యాసం చేశారు. పిల్లల సంఖ్య, వారికి అందుతున్న వసతులు, ఇంకా అవసరమైన సౌకర్యాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వాతావరణం కల్పించేలా అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పించాలి 2బీహెచ్‌కే ఇళ్ల నిర్మాణంతో పాటు కాలనీల్లో అవసరమైన రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రెయినేజీ, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. లబ్ధిదారులు సౌకర్యవంతంగా జీవించేలా నూకపల్లి 2బీహెచ్‌కే కాలనీలో మిగిలిన అవసరాలను కూడా ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.



## నేడు జిల్లాలో కోర్టులు ప్రారంభం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ వీరయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:**

నేడు జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాలలో కోర్టులను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ వీరయ్య ప్రకటనలో తెలిపారు. నేడు 22వ తేదీ ఉదయం 9.30 గంటలకు జిల్లాలోని మందమర్రి పట్టణంలో కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ - కమ్ - జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును, మధ్యాహ్నం 12 గంటలకు బెల్లంపల్లి పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

## అసైన్మెంట్ భూముల్లో క్రషర్ పనులా?

### అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

### పలువురు రైతుల నుండి అక్రమంగా అసైన్ భూములు కొనుగోలు చేసి రహదారి నిర్మాణం చేస్తున్న ప్రగావా ఎంటర్ప్రైజెస్

### అసైన్ భూముల్లో అక్రమంగా రహదారి నిర్మాణం భారీ షెడ్ల నిర్మాణం

**మేడ్చల్, ఆగస్టు 21 (అక్షరకలం):**

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్కోల్ గ్రామంలోని సర్వే నంబర్ 111లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రగావా ఎంటర్ప్రైజెస్ క్రషర్ పనులపై గ్రామస్తులు, స్థానిక రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. క్రషర్ యాజమాన్యం పలువురు రైతుల నుంచి అసైన్మెంట్ భూములను సేకరించి, ఆ భూముల్లో రోడ్డు తదితర పనులు చేపడుతున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక రైతులు ఇప్పటికే మేడ్చల్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసైన్మెంట్ భూములను ఇతరులకు విక్రయించడం, బదలాయించడం చట్టపరంగా నిషేధమని, అలాంటి భూములపై రెవెన్యూ అధికారులు విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. అసైన్మెంట్ భూముల్లో పనులు జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు అంటున్నారు. ఒక పెద్ద సంస్థకు సంబంధించిన పనులు జరుగుతున్న సమయంలో నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇదే సర్వే నంబర్‌లో గతంలో ప్రగావా ఎంటర్ప్రైజెస్ యాజమాన్యం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన సమయంలో అప్పటి ఆర్ఐ జోక్యం చేసుకుని పనులను నిలిపివేసినట్లు రైతులు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం అదే ప్రాంతంలో మళ్లీ రోడ్డు పనులు కొనసాగుతున్నప్పటికీ రెవెన్యూ సిబ్బంది స్పందించకపోవడంపై వారు ప్రశ్నిస్తున్నారు.



అసైన్మెంట్ భూములకు సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి, భూముల క్రయవిక్రయాలు లేదా అక్రమ బదలాయింపులు జరిగాయా? అనే అంశంపై విచారణ చేపట్టాలని రైతులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నట్లు తేలితే సంబంధిత భూములపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పనులను నిలిపివేయాలని వారు రెవెన్యూ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. రైతుల ఆరోపణలపై రెవెన్యూ అధికారులు, ప్రగావా ఎంటర్ప్రైజెస్ యాజమాన్యం అధికారికంగా స్పందించాల్సి ఉంది.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ - మంచిర్యాల

# సీనియర్ జర్నలిస్ట్, కవి మట్టె రవీందర్ కవితకు గుర్తింపు

## 23న లక్షెట్టిపేటలో తీరు తీరు పూలు పుస్తకావిష్కరణ






**మందమర్రి, ఆగస్టు 21 అక్షర కలం:**

పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, కవి మట్టె రవీందర్ రాసిన మరో కవిత పుస్తక ప్రచురణకు ఎంపికైంది. అక్షయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో తీరు తీరు పూలు శీర్షికతో వెలువడుతున్న సంచికలో రవీందర్ రాసిన నిస్సహాయ జీవితం కవిత ప్రచురితమైంది. అందంగా ముస్తాబైన ఈ సంచిక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జిల్లాలోని లక్షెట్టిపేట లోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత, చరిత్ర పరిశోధకులు డాక్టర్ తుమ్మల దేవ్ రావు, పుస్తక పరిచయకర్తగా ప్రముఖ రచయిత్రి నీలాదేవి హాజరు కానున్నట్లు అక్షయ సాహితీ సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు న్యాటెంకి రవీందర్, వేనంక చక్రవర్తి లు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సాహితీ ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21:**

జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాల ప్రారంభోత్సవం శనివారం నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లాలోని జైపూర్ లో గల ఎస్టిపిపి అతిథి గృహంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ వీరయ్య తో మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు.

# తెలంగాణ వీరభద్రియ (వీరముష్టి) నూతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం



**మందమర్రి, ఆగస్టు 21 అక్షర కలం:**

తెలంగాణ వీరభద్రియ (వీరముష్టి) కుల నూతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం పట్టణంలోని పద్మశాలి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. సంఘం హైదరాబాద్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆగుల తిరుమలేష్, మల్యాల గోపి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ప్రమాణం స్వీకారం చేశారు. సంఘం జిల్లా చైర్మన్ గా కడారి సాగర్, జిల్లా ఉపాధ్యక్షులుగా మల్యాల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దివిటి గణేష్, జిల్లా కోశాధికారిగా మల్యాల శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శిగా బాణాల రవి లు ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వీరభద్ర కులస్తులు చదువుల్లో రాణించాలని, కులంలో చదువుకునే పిల్లలకు తాము భరోసాగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వంతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో, హాస్టళ్లలో పిల్లలకు అడ్మిషన్లు ఇప్పిస్తామని, అదేవిధంగా వ్యక్తిగత రుణాలను ఎలాంటి హామీ లేకుండా బ్యాంకుల నుండి ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు చెవ్వ శ్రీనివాస్, కడెం జంగయ్య, కాటేపల్లి విట్టల్, కాటేపల్లి గండి స్వామి, పొన్నాల శివరాజు, వీరభద్ర కులస్తులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మీ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:**

జిల్లాలోని జన్నారం మండలం లింగాయపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మీ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఓ వ్యక్తి ఇంటి నిర్మాణానికి అనుమతి కోసం పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి 11 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా, బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, లంచం తీసుకుంటున్న సమయంలో ఆమెను పట్టుకున్నారు. లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, పంచాయతీ కార్యదర్శిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడుతామన్నారు.



# వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు



**మందమర్రి, ఆగస్టు 21 అక్షర కలం:**

పట్టణం, మండలంలో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శ్రావణమాసంలో వచ్చే రెండవ శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం అనాధిగా వస్తున్న ఆనవాయితి. శుక్రవారం ఉదయాన్నే ఇంటిల్లిపాది నిద్రలేచి, తలస్నాన మాడి, సాంప్రదాయ నూతన వస్త్రాలు ధరించి, పూజామందిరాలను అలంకరించుకొని, అనయరం లక్ష్మీదేవి ప్రతిమను నిలుపుకొని, సుంగధ పరిమళ ద్రవ్యాలను ఉంచి, సువాసనలు వెదజల్లే పూలచే అమ్మవారిని అలంకరించుకొని, కలశాన్ని ఏర్పాటుచేసి, అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వివిధ రకాలైన మధురమైన పదార్థాలు, పండ్లను నైవేద్యంగా సమర్పించారు. పూజానంతరం చుట్టుపక్కల గల బంధుమిత్రులను, ముత్తైదువులను ఆహ్వానించి, వారిచే ఆశీస్సులు తీసుకొని, వాయినాలు అందజేశారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పట్టణంలోని అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వరలక్ష్మీ వ్రతాన్ని పుర్కరించుకుని పలు ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఆలయాల్లో జరిగిన సామూహిక వ్రతాల్లో మహిళలు, భక్తులు పాల్గొని, తరించిపోయారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తే సకల సౌభాగ్యాలు, శుభాలు కలుగుతాయని, దీర్ఘసుమంగళిగా వర్ధిల్లవచ్చునని ముత్తైదువుల విశ్వాసం. దీంతో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తి భావంతో ఉదయం ఇంటివద్ద ముగించుకొని, సాయంత్రం మహిళలంతా ఆలయాలకు చేరుకోవడంతో భక్తులతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. పట్టణంలోని పలు ప్రముఖ దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పట్టణంలోని బురద గూడెం లో గల కామాఖ్య దేవి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు మహిళలను, భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ, వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేష అర్చనలు నిర్వహించి, వివిధ రకాల పూలతో అలంకరించి, ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారాయణాలు నిర్వహించి, కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాల కోసం మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్థానిక కేకే 1 సిఎస్పి సమీపంలోని దుర్గ మాత ఆలయంలో సైతం వరలక్ష్మీ వ్రత వేడుకలు వైభవంగా నిర్వహించారు.

# యువత ఉచిత కోచింగ్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోండి

## యువజన కాంగ్రెస్ నేత రాయబారపు కిరణ్



**మందమర్రి, ఆగస్టు 21 అక్షర కలం:**

పట్టణ నిరుద్యోగ యువత ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్లో అందిస్తున్న ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోని, ఉద్యోగాలు సాధించాలని పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్ తెలిపారు. కార్మిక, గనుల శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక ఇన్స్టిట్యూట్ లను సందర్శించి, ఉచిత కోచింగ్ వివరాలను యువతకు వివరించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ, ఈ కోచింగ్ ద్వారా భవిష్యత్తులో జరగబోయే ఎస్ఐ, కానిస్టేబుల్, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం కావచ్చునని తెలిపారు. అభ్యర్థులకు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో బోధన, ఉచిత స్టడీ మెటీరియల్, మధ్యాహ్న భోజన వసతి సైతం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, అర్హత ధృవీకరణ పత్రాలతో ఆగస్టు 31లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రదీప్, రిత్విక్, సాయికిరణ్, గణేష్, సతీష్, చోటు, కుమార్, సాత్విక్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:**

ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలం ద్వారక గ్రామంలో కొనసాగుతున్న ఎస్టి బాలుర వసతి భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎస్టి వసతి గృహ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకొని, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనుమలిస్ వారికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఓపి రిజిస్టర్, వార్డు, ల్యాబ్, మందుల నిల్వలను పరిశీలించి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు, వైద్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న గర్భిణుల ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు విధులలో అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులలో సాధారణంగా నమోదు అయ్యే వ్యాధుల వివరాలను తెలుసుకొని వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాల, భోజనశాల, వసతి గదులను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం జన్నారం మండలం కిష్టాపూర్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన ఇతర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓపి రిజిస్టర్, వార్డు, మందుల లభ్యత, వైద్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ల హాజరు, అందుబాటులో ఉన్న వైద్య సేవలపై వివరాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల తహశీల్దార్ తో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనుమలిస్ వారికి నిబంధనల ప్రకారం నోటీసుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు మెషిన్

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:**

జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పంపిణీ పథకం క్రింద ఆటోమేటిక్ కుట్టు మిషన్ లను 100 శాతం రాయితీతో అందించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఫ్ట్జు:7/స్త్రశీఎఎం.ఎన్త్రస్త్ర.స్త్రశీజ.ఆఅ వెబ్ సైట్ ద్వారా సెప్టెంబర్ 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, నిరుద్యోగ మహిళలు, పేదలు, నిరాదరణకు గురైన వితంతు, ఒంటరి, వికలాంగులకు, అనాద మహిళలకు, టైలరింగ్ ట్రైనింగ్ సర్టిఫికేట్ ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెల్లరేషన్ కార్డు, ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, కనీస అక్షరాస్యత 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం కలిగి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణులకు 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ వాసులకు 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. 2023-24 సంవత్సరంలో బిసి ఒకేషనల్ స్కీమ్ స్వయం ఉపాధి పథకం క్రింద ఆర్థిక లబ్ది పొందిన వారు అర్హులు కారని, పథకం మంజూరు కొరకు దరఖాస్తుదారులు డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత కుల, ఆదాయ, నివాసం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యా అర్హతలు, టైలరింగ్ శిక్షణ, అనుభవం తదితర ధృవీకరణ పత్రాలతో గ్రామీణులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, పట్టణ వాసులు మున్సిపల్ కార్యాలయంలో సెప్టెంబర్ 13వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని,



ఆన్లైన్ చేసిన దరఖాస్తును సంబంధిత అధికారికి సమర్పించనిచో ఆ ధరఖాస్తు పరిగణలోకి తీసుకోబడదని తెలిపారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955